కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 16 మార్చి 2025


సంపుటి: 14, సంచిక: 343 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## 22 రోజులైనా దొరకని కార్మికుల జాడ

ఎస్ ఎల్ బి సి టన్నెల్లో కార్మికులు చిక్కుకుపోయి 22 రోజులైనా వారి జాడ తెలియడం లేదు. రోబోకు అనుసంధానంగా లిక్విడ్ రింగ్ వాక్యూమ్ ట్యాంక్ యంత్రంతో రెస్క్యూ చేపడుతున్నారు. డి-2 ప్లేస్లో 4 మానవ అవశేషాలు ఉన్నట్లు జిపిఆర్ స్కానర్ చూపినా అక్కడ ఎలాంటి ఆచూకీ దొరకలేదు. దీంతో అక్కడ తవ్వకాలు నిలిపేసి హై రిస్క్ ఉన్న డి-1 దగ్గర తవ్వకాలు జరపాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు ఒక మృతదేహం బయటపడిన విషయం తెలిసిందే.





అదుపు తప్పిన కారులో

## నలుగురి దుర్మరణం

2



# తెలంగాణకు మరణ శాసనం రాసిన కేసీఆర్

అసెంబ్లీకి రెండుసార్లు వచ్చిన కేసీఆర్

రూ.57 లక్షల జీతం తీసుకున్నారు: సీఎం రేవంత్

కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టిన ఘనుడు

బీఆర్ఎస్ నేతలకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు

దావత్‌లు ఇచ్చే దోస్తులు తప్ప అభివృద్ధి, సంక్షేమం పట్టదా

మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవహేళన చేసింది

హైదరాబాద్ మార్చి 15 (నిఘా న్యూస్): గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా సీఎం వ్యాఖ్యలు గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలా ఉందని పదేళ్లు పాలించిన నేతలు మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని సీఎం అన్నారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే గవర్నర్ చదివి వినిపిస్తారని తెలిపారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగం కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉంటుందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు తమ అజ్ఞానాన్నే గొప్ప జ్ఞానంగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మహిళా గవర్నర్‌ను అవమానించిందన్న రేవంత్ రెడ్డి, తమ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను ..మిగతా 2లో

రెండోసారీ...

## నేనే ముఖ్యమంత్రిని

స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం

శాసన మండలిలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

2

జర్నలిస్టు ముసుగులో క్రిమినల్స్...

# బట్టలూడ దీసి ఊరేగిస్తా


జర్నలిస్టులలో అసలు ఎవరో నకిలీ ఎవరో, ఎయిడ్ ఎవరో, రాసే వాళ్ళు ఎవరో, రాయని బాస్కరులు ఎవరో, గుర్తింపు కార్డులు పొందిన వాళ్ళు జర్నలిస్టులు అవునో కాదో, గుర్తింపు కార్డుల వ్యాపారం ఎవరు చేస్తున్నారో, గుర్తింపు కార్డులతో తిరుగుతూ పైరవీలు చేసుకుంటున్న జర్నలిస్టులు ఎవరో తెలియని పరిస్థితులు.

## మీ మా ఇంట్లో ఆడబిడ్డలను తిడుతుంటే చూస్తూ ఊరుకోవాలా

- నకిలీ జర్నలిస్టుల వద్ద ప్రభుత్వ గుర్తింపు కార్డులు
- జర్నలిస్టు సంఘాల పేరుతోనూ దోపిడి
- తాంబూలం ఇవ్వనిదే వెళ్ళని గొట్టం గాళ్లు
- మా సంఘంలో సభ్యులు 42 ఎంత ఇస్తారో చెప్పండని బేరాలు
- మా ఇంట్లో ఆడబిడ్డలను తిడుతుంటే చూస్తూ ఊరుకోవాలా
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వరూపం

(కలం నిఘా ప్రత్యేక ప్రతినిధి కడారి బాలేశం)

హైదరాబాద్ మార్చి 15 (నిఘా న్యూస్):: ఇక సోషల్ మీడియా జర్నలిస్టులు ప్రతి పార్టీకి ఒకటి కాదు పది కాదు వందల్లో జర్నలిస్టులు పని చేస్తున్నారు. ప్రతి రోజు ఎదుటి పార్టీని ఏదొక విధంగా విమర్శించడమే ఈ జర్నలిస్టుల పని. వీళ్ళను ఏ కేటగిరిలో వేయాలి అధ్యక్షా ఏదొక పేరు పెట్టుకుని స్టార్ హోటల్స్ లో జరిగే ప్రెస్ మీట్లకు అటెండ్ అయ్యే బ్యాచ్ కూడా ఉంది. ఆడిటోరియాల్లో జరిగే ప్రదర్శనల దగ్గర కూడా భయపెట్టి పెద్ద పెద్ద పత్రికల పేర్లు చెప్పి అడుక్కునే నకిలీ జర్నలిస్టులు ఉన్నారు. వాళ్ళ దగ్గర కూడా ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఉంటాయి అధ్యక్షా అదే విచిత్రం. ఇలా అందరినీ పెంచి పెద్ద చేసింది రాజకీయ పార్టీలే అధ్యక్షా ప్రెస్ మీట్ పెట్టాలంటే భయపడిపోతున్నారు, వందల మంది వస్తున్నారు. తాంబూళం ..మిగతా 2లో



కృష్ణా జలాలపై చర్చకు

## కేసీఆర్‌ను ఆహ్వానించిన రేవంత్



హైదరాబాద్ మార్చి 15(నిఘా న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా ..మిగతా 2లో



## అలుపెరగని పోరాటం నాది

సహకరించండి.. మరింత అభివృద్ధి చేస్తాం: చంద్రబాబు

అమరావతి, మార్చి 15(నిఘా న్యూస్): జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్ద ప్రజలతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంను ప్రజలు పలు ప్రశ్నలు వేశారు. దానికి చంద్రబాబు సమాధానం ఇచ్చారు. '47 ఏళ్ల క్రితం అసెంబ్లీకి వెళ్లాను. 41 ఏళ్లుగా అసెంబ్లీకి వెళుతున్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. నా జీవితం అంతా అలుపెరుగని పోరాటం. నా చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేయాలనేదే నా సంకల్పం. ఇప్పటి ..మిగతా 2లో

## పసుపు ధరలు పెంచి ఆదుకోండి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ



2



రాహుల్ వియత్నాం

## పర్యటనపై బీజేపీకి అనుమానాలు

కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ మార్చి15(నిఘా న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని భాజపా మరోసారి విమర్శలు గుప్పించింది. కొంతకాలంగా ఆయన తరచూ వియత్నాం వెళ్తున్నారని, ఒక్కసారిగా ఆ దేశం పట్ల అంత అనురాగం ఎందుకు కలిగిందని ప్రశ్నించింది. సొంత నియోజకవర్గంలో కన్నా వియత్నాంలోనే ఆయన ఎక్కువ సమయం గడుపుతున్నారని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియా సమావేశంలో విమర్శించారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు? వియత్నాం వెళ్లారని విన్నాను. తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలోనూ ఆయన ఇన్ని రోజులు ఉండటం లేదు. తరచూ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఆసక్తికరంగా ఉంది. నూతన ఏడాది సమయంలోనూ వియత్నాంలో ఉన్నారు. దాదాపు 22 రోజులు అక్కడ గడిపారు. ఆ దేశం పట్ల హఠాత్తుగా అంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో చెప్పాలని రవిశంకర్ ప్రసాద్

పోలీసుల ఎదుట 64 మంది

# మావోయిస్టుల లొంగుబాటు

లొంగిపోయిన వారందరికీ ఆర్థిక సాయం




భద్రాచలం మార్చి 15 (నిఘా న్యూస్): తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ ..మిగతా 2లో

## భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ నిర్మాణాలు

హైకోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు



2




## పబ్లిక్ సర్వీసెస్ రూల్స్ మార్పు చేస్తూ ఉత్తర్వు

2

బీఆర్ఎస్‌కు...

## జాకీ పెట్టి లేపినా లేవదు



బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం: బండి సంజయ్

కరీంనగర్,మార్చి 15 (నిఘా న్యూస్): రాష్ట్రంలో పాలన అదుపు తప్పిందని, కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ..మిగతా 2లో

బీజేపీ అధికారంలోకి వస్తే...

## అసదుద్దీన్ దేశం వదిలి పారిపోతారు

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



2




## పోలీసుల ఎదుట 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి...

సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మరణ శాసనం రాసిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

గౌరవిస్తుందన్నారు. ప్రజలకు మేలు చేసేందుకు సూచనలు ఇస్తే బడ్జెట్‌లో పెడతామని, అంతేకానీ అడ్డుకుంటాం వెళ్లిపోతామంటే ప్రజలు అసెంబ్లీలోనూ గుండు సున్నా ఇస్తారని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షనేత కేసీఆర్ సభలో ఉన్నప్పుడే కృష్ణా జలాలపై చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. లెక్కలతో సహా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని, తప్పు చేస్తే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమన్నారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు మరణ శాసనం రాసింది బీఆర్ఎస్ నేతలేనని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాలుగేళ్లలో పూర్తి చేయాల్సిన ఎస్ఎల్‌బీసీని పదేళ్లయినాపూర్తి చేయకుండా నల్గొండకు అన్యాయం చేశారని విమ ర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 8 మంది మరణానికి బీఆర్ఎస్ కారణం కాదా అని ప్రశ్నించారు. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టు లను పదేళ్లయినా ఎందుకు పూర్తి చేయలేదన్నారు. తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వెళ్లిపోయారన్నారు. కేసీఆర్ 15 నెలల్లో రెండుసార్లు మాత్రమే సభకు వచ్చారన్నారు. కేసీఆర్ రూ.57 లక్షల 84 వేల 124 జీత భత్యాలు తీసుకొని ప్రజలను వారి ఖర్మకు వదిలేశారని ఆరోపించా రు. రోజా రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కేసీఆర్-రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారన్నారు. భావోద్వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక సాయం చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే నన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం చేసింది తామేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించినందుకు తనపై బీఆర్ఎస్ నేతలకు కోపం ఉండొచ్చు కానీ, కుల దురహంకారం ప్రదర్శించడం న్యా యమా అని సీఎం వ్యాఖ్యానించారు. గవర్నర్, స్పీకర్‌ను గౌరవించకుండా ఏకవచనంతో సంబోధించడమే కాకుండా సమర్థించుకుంటూ ధర్నాలు చేయడం ఎక్కడి న్యాయమన్నారు. బీఆర్ఎస్ నేతలకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు, దావత్‌లు ఇచ్చే దోస్తులు తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి వచ్చిన అప్పులు, వడ్డీలు తీర్చేందుకు అప్పులు తీసుకురావాల్సి వస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.లక్ష 58 వేల 41 కోట్లు అప్పు తెచ్చినట్లు వెల్లడించిన సీఎం, అందులో గత ప్రభుత్వం చేసిన రూ.88 వేల 591 కోట్లు, వాటిపై వడ్డీ రూ.64 వేల 768 కోట్లు తీర్చినట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రానికి రూ.7 లక్షల 38 వేల 707 కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. పారదర్శకంగా ఉంటామని, అబద్ధాలు చెప్పమన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజల్లో కోపం ఎందుకు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీకి ఇప్పటి వరకు 32 సార్లు వెళ్లానన్న సీఎం, అవసరమైతే ఇంకో 300 సార్లు వెళ్తానన్నారు. ప్రధానిని, కేంద్రమంత్రులను అనేక సార్లు కలిసినట్లు తెలిపారు. రాష్ట్రాల సీఎంలకు ప్రధాని పెద్దన్న లాంటి వారేనని పునరుద్ఘాటించారు. చెరువులను పునరుద్ధరిస్తుంటే రియల్ ఎస్టేట్ పడిపోయిందని ప్రచారం చేస్తున్నారన్నారు.

## అదుపుతప్పిన కారులో నలుగురి దుర్మరణం

**శ్రీకాకుళం మార్చి15 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లావేరు మండలం బుడమూరు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను తప్పించబోయి కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతపట్నం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

## బీఆర్ఎస్‌కు... జాకీ పెట్టి లేపినా లేవదు

మొదటి పేజీ తరువాయి...

ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డి లీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయక ముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

## రాహుల్ వియత్నాం పర్యటనపై బీజేపీకి అనుమానాలు

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతగా ఆయన భారత్‌లో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను భాజపా చాలా కాలంగా రాజకీయ అస్త్రాలుగా మలుచుకుంటోంది. గతేడాది డిసెంబరులోనూ ఆయన వియత్నాం పర్యటనపై విరుచుకుపడిరది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై దేశమంతా సంతాపం వ్యక్తం చేస్తున్న వేళ కొత్త సంవత్సరం కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. కాంగ్రెస్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆయన ప్రైవేటు పర్యటనలను భాజపా రాజకీయం చేస్తోందని, ఒక వ్యక్తిగా ఆయనకు విదేశాలకు వెళ్లే హక్కు ఉందని స్పష్టం చేసింది.

# అలుపెరగని పోరాటం నాది

మొదటి పేజీ తరువాయి...

వరకు ఎంత పనిచేశానో, రాబోయే 5, 10 ఏళ్లలో అంతకంటే రెట్టింపుగా పనిచేస్తాను. మీ సహకారం ఇవ్వండి. రాబోయే 22 ఏళ్లలో మన రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా చేస్తాను' అని చంద్రబాబు తెలిపారు. అలాగే అడిగిన మరికొన్ని ప్రశ్నలకు కూడా సీఎం రిప్లై ఇచ్చారు. ఆరోగ్యశ్రీలో కొన్ని టెస్టులు చేయడం లేదని నందిని అనే మహిళ ప్రశ్నించారు. అలాగే పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినా ఇవ్వడం లేదని మరొకరు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ.. 'నేను వచ్చింది మీకు బాధ్యతలు కూడా గుర్తు చేయడానికి. ఇలా ఏ సీఎం అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చారు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు. ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది" అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజాప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీ తంగా అపపులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు. మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు. ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు.

విజన్ రూపొందించడమే కాదని.. తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని...దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని.. కానీ దానిని నాశనం చేశారని ఫైర్ అయ్యారు. 'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది.. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు. వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం.. పశువులు వాటిని తిని, చని పోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అయినా నాలాగా వచ్చారా.. ఎవరికైనా మైక్ ఇచ్చారా.. ఎవరైనా వచ్చినా పరదాలు కట్టుకుని వచ్చారు.. విమానంలో అలా తిరిగి వెళ్ళిపోయేవారు.



ఇది ప్రజా ప్రభుత్వం.. సంక్షేమం, అభివృద్ధి రెండు చేయాలనేదే నా అభిమతం. 2004లో టీడీపీని గెలిపించి ఉంటే ఏపీ ఎక్కడికో వెళ్ళిపోయేది. 2019లో నన్ను గెలిపించి ఉంటే, విభజన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. దానిలో నా తప్పు ఉంది. గుజరాత్‌లో స్థిరమైన ప్రభుత్వం వలన అభివృద్ధి సాధ్యమైంది. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి స్థిరంగా సాగుతుంది అని చెప్పుకొచ్చారు. ఏపీలో ఇప్పుడు ఉన్నది ప్రజా ప్రభుత్వమన్నారు. వైసీపీకి అధికారం ఇస్తే ఏపీని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. వేరే వాళ్లు వస్తే ఏదో చేస్తారని ఓట్లేశారన్నారు. ఐదేళ్లలో విపరీ తంగా అపపులు చేసి వెళ్లారని సీఎం వ్యాఖ్యలు చేశారు. మన ఆరోగ్యానికి ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఆలోచించాలన్నారు. తిండి, తాగేనీరు, అపరిశుభ్రత వలన వస్తున్నాయని కూడా గమనించాలన్నారు.

ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్‌తో 25 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించామన్నారు. విజన్ రూపొందించడమే కాదని, తలసరి ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు. వారసత్వంగా 87 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలిపోయారని దానిని తీయడానికి నాలుగైదు నెలలు పడుతుందన్నారు. స్వర్ణాంధ్ర కోసం ఉద్యమం చేస్తూనే, స్వచ్ఛాంధ్ర కోసం ఉద్యమం చేయాలన్నారు. వేస్ట్ ఎనర్జీ కింద కంపోస్టు తయారుచేయడానికి ఒక టెక్నాలజీ వచ్చిందని తెలిపారు. బయో డైవర్సిటీ పేరుతో 10 లక్షలతో మెటీరియల్ పెడితే, కంపోస్టు తయారు చేయవచ్చని చెప్పారు. తణుకు ఎన్టీఆర్ పార్క్‌ను తాను డెవలప్ చేశానని, కానీ దానిని నాశనం చేశారని ఫైర్, అయ్యారు. 'ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం వచ్చినపుడు, మీరు కూడా బాధ్యతతో వ్యవహరిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. ఒకప్పుడు పారిశుధ్య కార్మికులను చులకనగా చూసేవారు. వారు మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. వారిపై గౌరవం పెరిగింది. మునిసిపల్ కార్మికులు అందరిని ఆదుకుంటాం. మీ పరిసరాలు, మీ ఇల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సమాజం కోసం, స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చారు. వారిని అభినందించాలి. వారి కోసం ఒక యాప్‌ను రూపొందిస్తాం. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం పశువులు వాటిని తిని, చనిపోతున్నాయి. ప్లాస్టిక్ వలన తినే తిండి కూడా విషం అయిపోతున్నది. క్యాన్సర్ వచ్చినప్పుడు బాధ పడుతున్నాం. కానీ క్యాన్సర్ కారణమైన ఆహారం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో క్యాన్సర్ రాకుండా చేయడానికి నోరి దత్తాత్రేయుడుని సలహాదారుగా నియమించాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధమే చేయాలి. దానివలన చెడు పరిణామాలు ఉన్నాయి. ప్రమాదకరమైన ప్లాస్టిక్ తయారుచేసే వారిని నియంత్రిదాం' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## రెండోసారీ... నేనే ముఖ్యమంత్రిని

### శాసన మండలిలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి15(నిఘా న్యూస్):** రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసన మండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు.తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడక పోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్‌లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం.



## బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ దేశం వదిలి పారిపోతారు

**హైదరాబాద్ మార్చి 15(నిఘా న్యూస్):** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా నేను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు. యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్య నాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకుడదని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. కమ్యూనల్ వయొలెన్స్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ చూస్తున్నారని రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసదుద్దీన్ ఒవైసీ మెంటల్ అయిపోయిండు రేవంత్ రెడ్డి, మీ కొత్త దోస్తులకు మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేపియండని రాజా సింగ్ సెట్కెర్లు గుప్పించారు.

## పబ్లిక్ సర్వీసెస్ రూల్స్ మార్పు చేస్తూ ఉత్తర్వు

**అమరావతి మార్చి 15(నిఘా న్యూస్):** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 2018లో తీసుకొచ్చిన ఏపీ పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌ను సవరిస్తున్నట్టు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ నోటిఫికేషన్ జారీ చేశారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల ఉత్పత్తి, ఏర్పాటు లైసెన్సులను 15-21 రోజుల్లోగా జారీ చేసేలా సర్వీస్ డెలివరీ గ్యారంటీ రూల్స్‌లో మార్పులు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. పారిశ్రామిక, వాణిజ్య నిర్మాణాల్లో వినియోగించే లిఫ్టులు, ఎస్కలే టర్ల ఉత్పత్తి, బిగింపు, లైసెన్స్‌ల జారీ, రెన్యువల్ తదితర అనుమతుల కోసం ఈ సవరణ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ అంశానికి సంబంధించిన బిల్లును ఇటీవలే ఏపీ శాసనసభ కూడా ఆమోదించింది.

## జర్నలిస్టు ముసుగులో క్రిమినల్స్... బట్టలూడ దీసి ఊరేగిస్తా

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వనిదే వెళ్ళరు జీతాలు ఇవ్వకుండా కేవలం లోగో గొట్టాలు, ఐడి కార్డులు ఇచ్చి తరుముతున్న మీడియా యాజమాన్యాలది తప్పు వాళ్ళను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు, రాజకీయ ప్రతినిధులది తప్పు మధ్యలో మీడియా సంఘాలు ఏం చేస్తాయి అధ్యక్షా వారి మాట ఎవరు వింటున్నారు? ఏ యాజమాన్యం వాళ్ళను గుర్తించింది. ప్రక్షాళన చేయండి అసలు ఎవరో నకిలీ ఎవరో, పెయిడ్ ఎవరో, రాసే వాళ్ళు ఎవరో, రాయని భాస్కరులు ఎవరో, గుర్తింపు కార్డులు పొందిన వాళ్ళు జర్నలిస్టులు అవునో కాదో, గుర్తింపు కార్డుల వ్యాపారం ఎవరు చేస్తున్నారో, అసెంబ్లీ లో కావచ్చు, సచివాలయంలో కావచ్చు. గుర్తింపు కార్డులు పొంది తిరుగుతూ పైరవీలు చేసుకుంటున్న జర్నలిస్టులు ఎవరో, అసలైన జర్నలిస్టులు ఎవరో లెక్కలు తీయండి అధ్యక్షా, ప్రక్షాళన చేయండి నిజమైన జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఈ న్యాయం కోసమే ఎదురు చూసి అలసిపోయారు, ప్రక్షాళన చేయండి అధ్యక్షా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ ను వేడుకున్నారు.

## భీమిలి బీచ్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

### విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ నిర్మాణాలు

### హైకోర్టు ఆదేశాలతో రంగలోకి దిగిన అధికారులు

**విశాఖపట్నం మార్చి15 (నిఘా న్యూస్):** విశాఖ జిల్లా భీమిలి బీచ్‌లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు,బీచ్ సందర్శకులకు ఇబ్బంది లేకుండా కట్టడాలు తొలగిస్తున్నారు. సుమారు 10 అడుగుల మేర భూమి లోపల వరకు తవ్వి కాంక్రీట్ గోడలను ధ్వంసం చేస్తున్నారు.

## పసుపు ధరలు పెంచి ఆదుకోండి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్ మార్చి 15(నిఘా న్యూస్):** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయని మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలలో 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17 వేల నుంచి రూ.11 వేల మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడు పోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17 నుంచి 27 వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు.



అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి. మార్చి నెలలో అధిక మొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతే లేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని, పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు.

# కృష్ణా జలాలపై చర్చకు కేసీఆర్‌ను ఆహ్వానించిన రేవంత్

మొదటి పేజీ తరువాయి...

జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్టేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా, తప్పే ముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడిరచారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని, కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిరదని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



## తాగునీటి సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష



**మౌలాలి, మార్చి 15 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్, అన్నపూర్ణ కాలనీలలో తాగునీటి సరఫరా సమస్య, లో ప్రెషర్ సమస్యలపై కాలనీవాసులు కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ కు ఫిర్యాదు చేశారు. శనివారం జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమావేశమయ్యారు . మంచినీటి సరఫరా సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ శాంతినగర్ అన్నపూర్ణ కాలనీలో తాగునీటి సమస్య అధికమైందని, లో ప్రెషర్ కారణంగా సరిపోయేంత నీరు ప్రజలకు అందడం లేదని అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులు అధికారులను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏజిఎం వేణుగోపాల్, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ దివస్ పై అవగాహనా ర్యాలీ






**బిక్కవోలు, 15 మార్చి (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో ప్రతి నెల మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత గ్రామాలు గాను, ప్లాస్టిక్ వస్తువులను నివారించ వలసినదిగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి, జిల్లా శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి,ఎంపీడీవో వి.శ్రీనివాస్, ఎమ్మార్వో బి.యస్.వి.వి. కృష్ణ, గ్రామ సర్పంచ్ ఎం.సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ రహితని చేయాలని అదేవిధంగా చెత్త ద్వారా సంపద సృష్టించడంపై గ్రామ సభల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నెలలో మూడవ శనివారం విన్నూతన కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుంది. ప్రజలందరూ అవగాహన కల్పించుకుని మన గ్రామాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమలు అంటువ్యాధుల నుండి ప్రజలకు రక్షణ కలుగుతుందని వారు తెలిపారు. ఆ విధంగా చేసేటట్లు ప్రజలచే ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి వి.డి.రత్న కుమార్ అంగన్వాడీ ,మెడికల్ ,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయం పునః నిర్మాణానికి భారీ విరాళం



**చిలుకానగర్, మార్చి 15 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ శివాలయం పునః నిర్మాణానికి చిలుకా నగర్ వాస్తవ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముదిరాజ్ సంఘం చిల్కానగర్ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ రెండు లక్షల యాభై ఒక వేల ఒక వంద నూట పదహారు రూపాయల విరాళం ప్రకటించారు. అందులో లక్ష రూపాయలు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, ఉప కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య, ఆర్. బాలరామ్, కావలి నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక అధికారి సమీక్ష



**తూప్రాన్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ టాక్స్, ఇతర నాన్ టాక్సెస్ కలెక్షన్ పై ప్రత్యేక అధికారి శ్రీపాద రామేశ్వర రావు సమీక్ష నిర్వహించారు. ఇందులో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ రఘువరన్, సిబ్బందితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ప్రాపర్టీ టాక్స్, వాటర్ చార్జెస్, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్లపై సమీక్ష నిర్వహించారు. కలెక్షన్ పర్సంటేజ్ ని మెరుగు పరచుకోవడానికి పలు సూచనలు చేయడం జరిగింది. సకాలంలో పన్నులు చెల్లించని టాప్ 100 ప్రాపర్టీలకు రెడ్ నోటీస్లు జారీచేసి ప్రాపర్టీని మున్సిపల్ ఆధీనంలో జప్తు చేయ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

# ప్లాస్టిక్ తో మానవాళికి తీవ్ర ముప్పు

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, మార్చి 15 (నిఘా న్యూస్):** ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపు ఇచ్చారు. స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ మనం వాడిపడేస్తున్న ప్లాస్టి క్ కవర్లు, ఉపకరణాలు పర్యావరణాన్ని కాటు వేస్తున్నాయి.డ్రైనేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయని ప్లాస్టిక్ సంచులు ప్యాషన్ అనుకుంటూ వస్త్రం, నారతో చేసి చేతి సంచులను పక్కన పడేసి రకరకాల జబ్బులను కొని తెచ్చు కుంటున్నాం అని అన్నారు. ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్న వస్తువులన్నీ ప్లాస్టిక్ సంచులు, కవర్లలోనే ఉంటున్నాయి. ప్రస్తుతం అంతా ప్లాస్టిక్మయమవుతుందని పేర్కొన్నారు. రోజు రోజుకీ అత్యంత దారుణంగా ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతుందని, అది ప్రమాదం అని తెలిసిన సులువుగా అయిపోతుంది కదా అని ఏమీ కాదులే అంటూ నిర్లక్ష్యం వహించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, వేడి వేడి ఆహార పదార్థాలు ప్లాస్టిక్ కవర్లో వేయడం వల్ల ఆ ప్లాస్టిక్ కరిగిపోయి క్యాన్సర్ గా మారి మనిషి ప్రాణాన్ని తీస్తుందని ఎమ్మెల్యే అన్నారు. దయచేసి ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలని, ప్రతి ఒక్కరూ కూడా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మానవ మనుగడ అంతరించి పోకుండా ఆలోచించి ప్లాస్టిక్ నిర్మూలన వైపుకు అడుగు వేద్దాం. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దాం అనే నినాదంతో అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ లో కాన్షీరామ్ జయంతి వేడుకలు

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు



**వరంగల్, మార్చి 15 (నిఘా న్యూస్):** బహుజన రాజ్యాధికార పితామహుడు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, కాన్షిరాం 91 జయంతి వేడుకలు వరంగల్ కాశిబుగ్గ జంక్షన్ లో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ బొల్లంపల్లి సారయ్య, జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ కాన్షిరాం చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా అధ్యక్షులు, నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు బస్ కె నాగరాజు మాట్లాడుతూ ఈ దేశంలో ఉండే బహుజనులు బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనార్టీలు 95 శాతం వున్నారు. ఓట్లు మావి సీట్లు మీవి నైచలేగా, నైచలేగా అంటూ పిలుపునిచ్చాడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసిన మన్యవర్ కాన్సిరాం అగ్రకుల పార్టీలను సైతం తమ పార్టీ వైపు చేసేలా వాళ్ల గుండెల్లో వణుకు పుట్టించాడు. భారతదేశంలో ఉండే అతిపెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన గొప్ప వీరుడు. ఎప్పుడైతే అధికారానికి దూరంగా ఉండే వాళ్ల జాతులు అంతరించి పోతాయి. భారతదేశాన్ని బహుజనులు ఏలాలి అప్పుడే రాజ్యాంగ ఫలాలు, అందరికీ సమాన వాటా, అన్న కాన్సిరాం నినాదంతో రాబోయే రోజుల్లో ముందుకు వెళ్లాలి అంటూ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ కార్యదర్శి వసుకుల ప్రవీణ్ వర్ధన్నపేట అధ్యక్షులు నరేష్ ఉపాధ్యాక్షులు శ్రీధర్ ప్రదాన కార్యదర్శి రాంబాబు రాజేంద్రప్రసాద్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కదిలిన అధికారులు





### ముస్లింల స్మశాన వాటికను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**వైరా, మార్చి 15 (నిఘా న్యూస్):** స్థానిక సమస్యలపై సిపిఐ(ఎం) చేపట్టిన పోరాటానికి స్పందించిన మున్సిపాలిటీ అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చెపట్టారు. స్థానిక బ్రాహ్మణపల్లి (చాపల కాలనీ) వద్ద ఉన్న ఖాభారస్థాన్ వెళ్ళుటకు చేపల కాలనీ ఊరు మధ్య రోడ్డు నుండి ఖభరస్థాన్ కాంపౌండ్ వాల్ కు గేట్లు ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఊరు మధ్య నుంచి ఖభరస్థాన్ కు బౌతికాయాన్ని తీసుకు వెళ్లడాన్ని స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీన స్థానిక సమస్యలపై మున్సిపాలిటీ వద్ద చేసిన చేసిన ఆందోళనలో భాగంగా ఖభరస్తాన్ ప్రత్యామ్నాయ దారి ఎర్పాటు చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) పోరాటానికి మున్సిపాలిటీ కమిషనర్ చింతా వేణు స్పందించి ఖభరస్థాన్ దారిని పరిశీలించారు. ఖాభారస్థాన్ కు ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేస్తామని, గ్రామంలో నుంచి భౌతికకాయాలు వెళ్ళటాన్ని నిలిపి వేస్తామని స్థానికులకు చెప్పడం జరిగింది. ఈ పరిశీలనలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ నాయకులు కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ, వేల్పుల మైకేల్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గర్భాశయంలో పిండం పెరుగుదలపై శ్రద్ధ వహించాలి

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.అఫ్షు జబీన్



**నాంపల్లి, మార్చి 15 (నిఘా న్యూస్):** గర్భాధారణ సమయంలో పిండం సరైన ప్రమాణంలో పెరగకపోవడం, పెరుగుదలలో ఆలస్యం, గర్భాశయంలో పిండం పెరుగుదల తగ్గిపోవడం జరిగే ప్రక్రియను వైద్య పరిభాషలో ఇంట్రాయుటరైన్ గ్రోత్ రిస్ట్రక్షన్ (ఐ.యు.జి. ఆర్) అంటారని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అఫ్ష జబీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా, హెచ్.ఓ.డి.డాక్టర్ సుగతి పర్యవేక్షణలో ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో కష్టతర కాన్పులైన సాధారణ ప్రసవాలు చేయడం జరుగుతుందని వివరించారు. గర్భాశయంలో పిండం పెరుగుదల తగ్గిన ప్రసవాలు చేయడం, రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు చేయడం కష్టతరం అవుతుందని అన్నారు. అయినా ప్రసూతి వైద్య విభాగపు అధికారిణి డాక్టర్ స్వాతి తన అనుభవాన్ని జోడించి సాధారణ ప్రసవాలు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. దీంతో సాధారణ ప్రసవాలు చేయడంలో సఫలీకృతం అవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేస్తున్నారు.గర్భాశయంలో పిండం పెరగకపోవడానికి కారణాలు తెలిపారు. తక్కువ వయసులో వివాహం, వయసు పైబడిన తర్వాత వివాహం చేసుకోవడం, పోషకాహార లోపం, తల్లికి దీర్ఘకాలిక రోగాలు ఉండడం, కిడ్నీ వ్యాధి, గుండె అనారోగ్యం, రక్తహీనత, స్టెరాయిడ్ మాత్రలు దీర్ఘకాలం పాటు అధిక మోతాదులో వాడడం, శ్వాసకోశ వ్యాధులు, గర్భధారణ మధుమేహం, అధిక రక్తపోటు, మాయ సమస్య, మాయ ఇన్ఫెక్షన్ కు గురి కావడం, 9వ నెలలో తల్లికి అనారోగ్య సమస్యలు ఏర్పడడం, ఫీటల్ కారణాలు వంశ పారంపర్యంగా, క్రోమోజోమల్, ఇన్ఫెక్షన్, కవలలు, అధిక సంతానం. తదితర కారణాలు తెలిపారు. గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదిస్తే, డాక్టర్ల సూచనల మేరకు అల్ట్రాసౌండ్ పరీక్షలు, డాప్లర్ పరీక్షలు, టిఫా స్కానింగ్ పరీక్షలు 18 వారాల నుండి, 20 వారాలలోపు చేసుకోవడంతో పిండం ఆరోగ్యం క్షుణ్ణంగా తెలిసి పోతుందని వివరించారు. పిండ ఆరోగ్యం, పిండం బరువు, పిండం పొడవు తెలుస్తుందని తెలిపారు. తద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించి సాధారణ ప్రసవాలు చేసి తల్లి నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేస్తామన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం శిశువుకు తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని సూచించారు. కావున గర్భిణీ స్త్రీలు ఆరోగ్య నియమావళి తప్పనిసరి పాటించాలని సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి. క్యాల్షియం మాత్రలు తప్పనిసరి వాడాలని సూచించారు. రక్త పోటు ఉంటే అదుపులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. గర్భిణి స్త్రీలు ఆరోగ్య నియమావళిని పాటించి సాధారణ ప్రసవాలు చేసుకుని, తల్లి నవజాత శిశువు ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

# రేపటి నుండి పదవ తరగతి పరీక్షలు

### ఏర్పాట్లను పూర్తి చేశామన్న ఎంఈఓ కుశలవ దొర



**కోరుకొండ, మార్చి 15 (నిఘా న్యూస్):** పదో తరగతి పరీక్షలు ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు మండల విద్యాశాఖ అధికారి టీ. కుశలవ దొర ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి పరీక్షలకు కోరుకొండ మండల ప్రభుత్వ పాఠశాల నుండి 440 మంది విద్యార్థులు, బాలికలు 444 మంది మొత్తం ఎనిమిది వందల ఎనభై ఉన్నట్లు తెలిపారు. ప్రవేట్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు బాలురు 178 మంది, బాలికలు 199 మొత్తం 377 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. మండలం మొత్తం మీద 1,261 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అన్నారు. ఇందుకు సంబంధించి మండలంలో ఏడు చోట్ల పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏడు కేంద్రాలలో ఏడుగురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఏడుగురు చీఫ్ సూపరింటెండెంట్ లు, 94 మంది ఇన్విజిలేటర్లు నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగా కుండ ఫర్నిచర్ , ఫ్యాన్లు, లైట్లు ,మంచినీటి సదుపాయం, వాష్ రూములు ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సైనిక్ పురి, మార్చి15 (నిఘా న్యూస్):** డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం ఫంక్షన్ హాల్ దగ్గర లో గల మజీద్ లో రియాజ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, మణెమ్మ, బాల రాజు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయులో చేరిన ఇసుక లారీ అన్ లోడింగ్ కార్మికులు



**ఉప్పల్, మార్చి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని ఇసుక లారీ అడ్డా వద్ద అన్ లోడింగ్ 100 మంది కార్మికులు శనివారం సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్న మాట్లాడుతూ కార్మికుల కోసం నిస్వార్థంగా పనిచేసే సిఐటియులో చేరినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. అన్లోడింగ్ కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇసుక లారీ యజమానులు అన్ లోడింగ్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. వారు చేస్తున్న పనికి ఇతోధికంగా తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్లోడింగ్ కార్మికులు గంగారాం, భాస్కర్, ప్రసాద్, లక్ష్మణ్, రమేష్, వీరాలాల్, యాదగిరి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఆర్




**హబ్సిగూడ, మార్చి 15 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ తండ్రి శ్రీశైలం శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి శనివారం ఉదయం శ్రీశైలం మృతదేహానికి నివాళులర్పించి కిషోర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



**ఏటూరు నాగారం, మార్చి 15 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బి.రేణుక అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు భారత ప్రభుత్వం అందించినటువంటి వినియోగదారుని హక్కులు,ప్రపంచ వినియోగదారుల ప్రాముఖ్యత గురించి 2025 సంవత్సరం థీమ్ సుస్థిరమైన జీవనశైలికి ఒక న్యాయపరమైన పరివర్తనని, నేటి సమాజంలో వినియోగదారులు మోసపోతున్న తీరును వివరించగా కామర్స్ విభాగం జి.రాజశేఖర్, ఎకనామిక్స్ విభాగం పి.భాస్కర్ ప్రపంచ వినియోగదారుల కార్యక్రమం ప్రాముఖ్యత, వినియోగదారులు పొందాల్సిన న్యాయపరమైన ఆరు హక్కులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ డి.నవీన్,డాక్టర్ పి.జ్యోతి, కనిస్ ఫాతిమా, సంపత్, మున్ని, రమేష్, జీవవేణి, సుమలత, భావన, అభిలాష్ తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ లో కాన్షీరామ్ జయంతి వేడుకలు



**ఘట్ కేసర్, మార్చి 15 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ లో ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలను అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గార గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

## మౌలిక సదుపాయాలకు పెద్ద పీట

### కార్పొరేటర్ బన్నాల గీత



**చిలుకానగర్, మార్చి 15 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ లోని నాగదేవత టెంపుల్ ఎదురుగా చిల్కానగర్ గుట్ట పైన ఉన్న వీధులలో మౌలిక సదుపాయాలు సిసి రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ , వీధిలైట్ల ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గీతకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలేందర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బస్తీ వాసులు డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన ప్రతిపాదనలు పంపించడం జరిగిందని నిధులు మంజూరు అయిన వెంటనే ఒక్కొక్కటిగా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలేందర్,శేఖర్, నవీన్, పాండు, నాగేష్, సమద్, శ్రీకాంత్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, మార్చి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ, గురురత్న చింత శివ అది నారాయణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అంబపరకు, కులుకగా నడవరో, అలరులు కురియగా, గరుడ గమన, భామాకలాపం, జతిస్వరం, నరసింహ కౌతం, శివాష్టకం, జయ జయ దుర్గే, యమునా తటాక, భో శంభో, మరకత మణిమయ, లేఖ, కుండ పై నృత్యం మొదలైన అంశాలను వసుధ, శ్రావణి ప్రియా, శ్రావ్య శ్రీహరిత, సంయుక్త, నీలోత్పల, లేఖశ్రీ , లోహిత, చర్విత, నివేదిత, స్నేహిత, సహస్ర, నందిక, వంశిక, లౌక్య ప్రియ, నందిని, తన్వి రెడ్డి, వసు ప్రియ మొదలైన వారు పాల్గొన్నారు. నాట్య గురువులు యక్షగాన కంటివర డాక్టర్ పసుమర్తి శేషు బాబు, కళారత్న డాక్టర్ వనజ ఉదయ్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## విజయనగరంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన ఇండస్ టవర్స్



**విజయనగరం, మార్చి 15 (నిఘా న్యూస్):** ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మౌలిక సదుపాయాల కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో విజయనగరంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏపీలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖాధికారి(డిఈవో) యు.మాణిక్యం నాయుడు విజయనగరం జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్ సౌకర్యాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండస్ టవర్స్ సంస్థ ప్రధాన సీఎస్ఆర్ కార్యక్రమం 'సాక్షం'లో భాగమైన ఈ చొరవ తరగతి గదులను డిజిటల్ మౌలిక సదుపాయాలతో సన్నద్ధం చేయడం, విద్యావేత్తలు, విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందజేత



**ధర్మపురి, మార్చి 15 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ అనుదీప్,డాక్టర్ సుస్మిత టీబీ పాజిటివ్ గా వచ్చిన వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ధర్మారం మండలం వివిధ గ్రామాలలో మొత్తం 41మంది టీబి వ్యాధిగ్రస్తులు ఉన్నారు.టీ.బి ముఫ్త్ భారత్,టీబి నిక్షయ్ పోషణ అభియాన్ కార్యక్రమం క్రింద ఈ న్యూట్రిషన్ కిట్లను అందించమని డాక్టర్ లు తెలిపారు.టీబీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న వ్యక్తులకి పోషకాహారం అందించాలనేది ప్రధాన ఉద్దేశమన్నారు.ఇవి వారికి ప్రతి నెల,ఆరు నెలల కాలానికి అందజేయడం జరుగుతుంది.వీటిని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకొని చికిత్స సరిగా తీసుకుంటూ మంచి ఆహారం తీసుకొని టీబీ వ్యాధి నుండి రోగి పూర్తిగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఇ.ఓ నరసింహారెడ్డి, పిహెచ్ఎన్ విజయ, లలిత,సూపర్వైజర్ లు జయ, జీవరాని,హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి,ఫార్మసిస్ట్ కృష్ణ,ఆఫీస్ సబార్డినేట్ మల్లేశం సిబ్బంది పాల్గొన్నారు.

# జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం అనైతిక చర్య

### అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్



**అంబర్ పేట, మార్చ్ 15 (నిఘా న్యూస్):** అసెంబ్లీ సమావేశాల నుంచి బిఆర్ఎస్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడానికి ఆ పార్టీ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. అబద్ధపు వాగ్దానాలతో ఆరు గ్యారెంటీలు, వందల హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై అనైతిక చర్యలు చేపట్టడం చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు. శనివారం అంబర్ పేట డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులపై అసెంబ్లీలో చేపడుతున్న ప్రభుత్వ నియంతృత్వ పోకడకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక శాసనసభ సమావేశాల నుంచి ఆయనను సస్పెండ్ చేసిందని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనని ఆయన మండిపడ్డారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని భేషరతుగా వాపస్ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పీకర్ పట్ల ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడనప్పటికీ సస్పెన్షన్ వేటు వేసి నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను దెబ్బతీశారని తెలిపారు. ప్రజల కోసం ప్రతిపక్షం తరపున సభకు తెలియజేయడం హక్కుగా పరిగణించాల్సిందిపోయి హక్కులకు భంగం కల్గించే విధంగా అసెంబ్లీని నడిపించడం సరికాదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి పోయారని అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రతిపక్ష నేతల గొంతునొక్కడం ప్రజావ్యతిరేకమని పేర్కొన్నారు.

# ఎఐ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు



**సిద్దిపేట, మార్చి 15 (నిఘా న్యూస్):** కొమురవెల్లి లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఐ ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేయుటకు జిల్లాలో 31 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 లో ప్రారంభించిన ఎఫ్ ఎల్ ఎన్, ఫౌండేషన్ లిటరసీ న్యూమరసి, ప్రోగ్రాం ద్వారా పాఠశాల విద్యార్థుల గణిత, తెలుగు అభ్యసన సామర్థ్యం పెంచేందుకు కృషి జరుగుతుంది. వీటిలో 29 పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. 30 కోట్ల రూపాయలతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా టాయిలెట్స్, అదనపు తరగతులు, కంపౌండ్ వాల్స్ తదితర నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అందుకు ఇప్పటివరకు 19 కోట్ల రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలో చేపట్టిన నిర్మాణాలకు పెండింగ్ లో ఉన్న ఐదు లక్షల రూపాయల నిధులను వెంటనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు విడుదల చేస్తామని తెలిపారు. భాష పై పట్టుంటే విజయం సాధిస్తారని భాషలను సంపూర్ణంగా నేర్చుకొంటె భావవ్యక్తీకరణ ఫర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. అవతలి వారి గురించి ఆలోచించకుండా మనం చేసే పనిపై పూర్తిగా దృష్టి పెడితే విజయం సాధించవచ్చు అని అన్నారు. ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన గురించి కష్టపడితే విజయం సాధ్యమని కష్టపడి కాన్ఫిడెంట్స్ గా కష్టపడితే సివిల్స్ లో ఐనా సులభంగా విజయం సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎఎస్ఓ భాస్కర్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు శక్తివంచన కృషి

### సామాజిక ఉద్యమ కారుడు పాఠం శెట్టిని అభినందించిన ముఖ్యమంత్రి



**గోకవరం, మార్చి 15 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొనటానికి తణుకు రావలసిందిగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నానని పాఠం శెట్టి తెలిపారు. గతంలో మీరు చేసిన సేవలు, శిక్షణా తరగతులు, ప్రజలను చైతన్యపరిచే విధానం మరువలేనిదని మరలా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు విజన్ 2047 నిర్మాణానికి మీ అనుభవం అవసరమని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలలో పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరడం ఆనందాన్నిచ్చిందని సూర్యచంద్ర తెలిపారు. గతంలోనూ ప్రస్తుత కాలంలో నేను చేస్తున్న సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి, అవార్డు ప్రధానం చేసి ప్రోత్సహించడం చాలా ఆనందాన్నిచ్చిందని పాఠం సూర్యచంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి మంచి సమాజం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పాఠం శెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.

# పశువుల రవాణా, గంజాయి నిర్మూలన పై కఠిన చర్యలు

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



**ఏటూరు నాగారం, మార్చి 15 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఉత్తర్వుల మేరకు ఏటూరునాగారం సబ్-డివిజన్ లో పశువుల అక్రమ రవాణా,గంజాయి నిర్మూలనకు అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాగా గతంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులపై ఏటూరునాగారం సబ్-డివిజన్ లో పది కేసులు నమోదు చేసి 162 పశువులను సంరక్షించి గోశాలలకు తరలించడం జరిగిందని వివరించారు. గంజాయి రహిత సమాజం కోసం ఏటూరు నాగారం సబ్ - డివిజన్ పోలీస్ అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. హై స్కూల్ స్థాయి నుండి డిగ్రీ కాలేజీ స్థాయి వరకు, అన్ని గ్రామాల వారీగా గంజాయి నిర్మూలన కోసం యాంటీ డ్రగ్ వారియర్స్ పేరుతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, వాటిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది. ఏటూరునాగారం సబ్-డివిజన్ లో ఎఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు అందరూ పోలీస్ అధికారులు ప్రభుత్వ, ప్రవేటు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలలో ఉన్న అధ్యాపకుల సహాయంతో అక్కడికి నేరుగా వెళ్లి గంజాయి నిర్మూలనపై విద్యార్థిని, విద్యార్థులలో అనేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కోసం సబ్- డివిజన్, జిల్లా స్థాయిలో యువత కి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమారు రెండు వేల మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు.ఏటూరునాగారం సబ్-డివిజన్ లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలతో అన్ని అనుమానిత ప్రదేశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం నిత్యం తనిఖీలు చేయడం జరుగుతుంది.ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి గంజాయి నిర్మూలన కోసం ములుగు పోలీసు ఎనలేని కృషి చేస్తుందని,ప్రజలకు హాని కలిగించే గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా గురించి ఎవరి వద్దనైనా ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీస్ శాఖకు వెంటనే డయాల్ 100కి గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి గాని కాల్ చేసి సమాచారం తెలియజేయాలని ప్రజలను కోరుకుంటూ, అలాంటి నేరస్థులపై పోలీసులు తప్పకుండ కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం సమర్థవంతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను ములుగు ఎస్పీ డా.శబరీష్. పి,అభినందించడం జరిగిందని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ తెలిపారు.

# సేవకు చిరునామా మాజీ ఎంపి నామ

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా జన్మదిన వేడుకలు



**ఖమ్మం, మార్చి 15 (నిఘా న్యూస్):** ప్రజల సేవ కోసం నిత్యం పరితపించే నాయకుడు,సేవకు చిరునామా అయిన బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు,అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయా మండలాల్లోని పలు దేవాలయాల్లో అభిమానులు పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించారు.ఖమ్మం కార్పొరేషన్, ఎన్ఎస్పీ క్యాంప్, రామగిరిలోని శ్రీ సీతారామాంజ నేయ స్వామి ఆలయంలో నామ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నామ కుటుంబ సభ్యుల గోత్ర నామంపై అర్చన నిర్వహించి,స్వామివారికి విశేష పూజలు నిర్వహించి, వేదపండితుల ఆశీర్వాదం పొందారు.ఆ తర్వాత ఖమ్మంలో జూబ్లీపుర లోని నామ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగ భూషణం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నామ సేవలను కొనియాడారు. మాట్లాడుతూ నామ రాజకీయాల్లో రాక ముందు నుండే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, నాయకులు తన్నీరు రవి, ఏదునూరి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు యాకుబ్, కృష్ణప్రసాద్, బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్,కొడగంటి ఆంజనేయులు, బిసి నాయకులు అప్పారావు, షేక్ సైదా,దినేష్,ఖమ్మం రూరల్ మండలం నుండి ఏర్పుల రాజా, కొంపెల్లి సురేష్, ఎలిశెట్టి కృష్ణ, మహిళా నాయకులు భూక్యా జ్యోతి, గద్దెల మరియమ్మ, గ్లోరీ, బిందు, చిలకాబత్తిని స్వరాజ్యంతో పాటుగా నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణప్రసాద్ , పగడాల రవి, పోట్ల నితీష్, షారుక్ అర్ఫాత్, హర్ష, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ సత్య నగర్ బస్తీ అధ్యక్షుడు ఎం.రామ్ చందర్ భార్య కుముదినీని డివిజన్ కార్పొరేటర్ అమృత శనివారం పరమర్శించారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కార్పొరేటర్, సత్యా నగర్ లోని వారి ఇంటికి వెళ్లి కుముదినీని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు.

*-నల్లకుంట, మార్చ్ 15 (నిఘా న్యూస్):*

## పరిసరాల పరిశుభ్రతకు సమయం కేటాయించండి

### ఎండి పుత్తూరు సర్పంచ్ మోహన ప్రియ



**శ్రీకాళహస్తి, మార్చి 15 (నిఘా న్యూస్):** ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలిపారు. అనంతరం గ్రామ పరిశుభ్రత కోసం ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవలందించాలని పరిసరాల పరిశుభ్రతకై సమయం కేటాయించాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్దులచే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చంద్రకళ సచివాలయ సిబ్బంది తెదేపా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్



**నారాయణపేట, మార్చ్ 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు **8712670398** ఫోన్ నంబరుకు లేదా డయల్ **100**కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## అలరించిన భరత నాట్య నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, మార్చి 15 (నిఘా న్యూస్):** మాదాపూర్ శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాల్లో అశ్విని, హర్షిత రెడ్డి, ఐక్యత వర్మ, శ్రీ సాయి రామ్ భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి,వినాయకకౌతం,నటేశ కౌతం, బ్రహ్మానంది కౌత్వం, హంసానందిని జతిస్వరం, పరిపాహి శ్రీ చాముండేశ్వరి దేవి కృతి,పదం, శృంగార లహరి, సురిటీ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## ఇంటిని ధ్వంసం చేసిన దుండగులు



**నిజాంపేట్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ లో పౌర్ణమి కామ దహనం హెూలీ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సప్తగిరి సెట్ ఇంట్లో లేనిది చూసి దుండగులు తలుపు చెక్కలు ఇంటి దూలాలు ధ్వంసం చేసి, కామ దహనంలో తగల బెట్టారని ప్రతిపక్ష బిఆర్ఎస్ హస్తం ఉందని ధ్వజమెత్తారు. ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా అలాగే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## నేడు కొలిమి గుండ్లలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన



**కొలిమిగుండ్ల, మార్చి 15 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నేటి ఆదివారం పర్యటిస్తున్నట్లు టిడిపి నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి శనివారం తెలిపారు. ఎన్టీఆర్ సుజల ప్రవంతి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పున: ప్రారంభించనున్నారు. కావున మండలంలోని అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోటపాడు శివరామిరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన కంబగిరి స్వామి



**తాడిపత్రి, మార్చి 15 (నిఘా న్యూస్):** తాడిపత్రి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం తహసిల్దార్ రజాక్ వలి, ఎంఈఓ నాగరాజు, హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఆర్ కె కంబగిరి స్వామి, గౌరవాధ్యక్షులు నరసింహులు, కడప జిల్లా చైర్మన్ విజయ్ కలిసి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ రజాక్ వలి హ్యూమన్ రైట్స్ సంస్థను అభినందించారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన సిపి



**వరంగల్, మార్చి 15 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్ ఘనపూర్ లో పర్యటనకు సంబంధించి శివుని పల్లె శివారు ప్రాంతంలో జరిగే బహిరంగ సభకు సంబందించిన ఏర్పాట్లను వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ పరిశీలించారు. ముఖ్యంగా హెలిప్యాడ్ సభస్థలి వి ఐ పి.పార్కింగ్ సాధారణ పార్కింగ్ ఏర్పాట్లతో భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### కో-ఆర్డినేటర్ దయా అరుణ



**ధర్మపురి, మార్చి 15 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం ప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మహిళలతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.లేబర్ కార్డు,సుకన్య సమృద్ధి యోజన,సురక్ష భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,జీవన జ్యోతి యోజన, మహిళ చట్టాలు హక్కులపై వివరించారు.మహిళ సాధికారత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు.అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల గురుంచి తెలియజేశారు.ఋతు క్రమం,పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ విజయ నిర్మల,మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాలలు తనిఖీ చేసిన ఎస్సిఈఆర్ టి బృందం



**మనోహరాబాద్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను శనివారం రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి. టీం సభ్యులు మంగారెడ్డి ఆకస్మికంగా పర్యటించి తనిఖీ నిర్వహించారు. విద్యా బోధనను, విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనాలను పరిశీలించారు. అనంతరము ఉపాధ్యాయినీ, ఉపా ధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటుచేసి తగు సూచనలు చేశారు. విద్యార్థులతో చర్చ పద్ధతిలో బోధన చేసి, విద్యార్థులను అనేక అంశాలపై ఆలోచింప చేయవలసిందిగా కోరారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనలు పరిశీలించి సూచనలు చేసినట్టు ప్రధాన ఉపాధ్యాయులు నరసింగం తెలిపారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కి స్వస్తి పలుకుదాం



**విశాఖపట్నం, మార్చి 15 (నిఘా న్యూస్):** విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు స్వస్తి చెబుదామని ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్, కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, మేయర్ హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. శనివారం ఆర్కే బీచ్ వద్ద స్వర్ణాంధ్ర-స్వచాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళీమాత టెంపుల్ నుంచి ఉత్సాహంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న అధికారులు వార్డు సచివాలయ సిబ్బంది యువత.

# నిడ్జింత జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట, మార్చ్ 15 (నిఘా న్యూస్):** నారాయణ పేట జిల్లా కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా, లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. వాటిని చెవిలో పెట్టుకొని విన్నారు. విద్యార్థులతో ముఖా ముఖి ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాలన్నారు. అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమై ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి, ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, లాజర్ విజయ్, సుజాత, దేవేంద్రప్ప, రంగ శ్రీనివాస్, శ్రీనివాస్, నగేష్, వెంకట్రాములు, ఆనందం, రామకృష్ణ,వరలక్ష్మి,హన్మంతు, షఫీ, పీడీ కతలప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# మాత శిశు సంరక్షణ సిబ్బందితో డిఎంహెచ్ఓ సమీక్ష

### సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశం



**ములుగు, మార్చి 15 (నిఘా న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశం మందిరంలో శనివారం మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది, ఆర్బిఎస్కె ప్రోగ్రాం సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశం ఏర్పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్,ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని కోరారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు, సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఆర్బిఎస్కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది, మాతా శిశు సంరక్షణ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యను పరిష్కరించండి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



**ఇల్లందు, మార్చి 15 (నిఘా న్యూస్):** హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి ఇల్లందు రెవెన్యూ తహసిల్దార్ గవర్నమెంట్ సర్వేర్ ద్వారా హద్దులు నాటి.భూ సమస్య పరిష్కరించాలంటూ నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ ఇల్లందు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామం 603/37. 6.12.గుటల భూమి పూనెం సూరయ్య పట్టా కేవలం 603 లో మాత్రమే ఉందన్నారు. బై నెంబర్ గల భూమికి అతనికి ఏం సంబంధం లేదన్నారు. అతని భూమి హద్దులు దాటి వేరే వాళ్ళ భూమి పట్టా ఉన్న దానికి సంబంధం లేని దానికి వచ్చి మా భూమి అందులో ఉందని అనుమానంతో హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కావున లోకల్ సర్వే రిపోర్టు ప్రకారం గవర్నమెంట్ సర్వేయర్ ద్వారా గత హద్దులను చూసి ఎవరికి నష్టం జరగకుండా హద్దులు వేసి సమస్యలు పరిష్కరించి కోర్టు తీర్పును అనుసరించి పనిచేయాలంటూ నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కృష్ణవేణి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల కోసం పంచాయతీ కార్మికుల భిక్షాటన




**నారాయణపేట, మార్చ్ 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు లేక నారాయణపేట లో బిక్షాటన చేసిన కార్మికులు. అనంతరం తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ముందు ధర్నా జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. నరసింహ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా బకాయి పడ్డ, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9,500 రూపాయలు. అది కూడా నెల నెలా ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పి మూడు నెలలు గడచినా రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు. రోజు పనిచేసే శ్రవజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం. పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుంది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉందన్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలలో తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు. నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో అధికారులకు, రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికులను కూడ గట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, వెంకటయ్య, కృష్ణయ్య, రామ్ చందర్, కోడెప్ప, రాజు, భీశప్ప ఆశప్ప సాయిబాబా, వెంకటప్ప, మొన్నే నాయక్, మనమ్మ, లక్ష్మి, సిద్ధిరాం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

### విద్యార్థులకు కంటి అద్దాలు అందజేసిన కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 15 (నిఘా న్యూస్):** విషయాన్ని అర్థం చేసుకొని అవగాహన పెంచుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 72 మంది విద్యార్థులను గుర్తించి వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అలుగునూరు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఈ కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. విద్యతో అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చని సూచించారు. పాఠశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సబ్జెక్టు అర్థం కాకపోతే ఉపాధ్యాయులను మళ్లీ మళ్లీ అడగాలని, వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి షాజిత, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీ రామ్ జయంతి వేడుకలు

### సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్



**ములుగు, మార్చి 15 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో శనివారం సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్ ఆధ్వర్యం లో కాన్సీ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయక్ మాట్లాడుతూ దేశంలో దళిత బహుజన మైనార్టీలు ఎక్కువ శాతం ఉన్నప్పటికీ స్వాతంత్ర్యనంతరం రాజ్యాధికారం బ్రాహ్మణ ,బానియాల చేతుల్లోకి వెళ్లిందని,దేశ సంపద, భూములు, వ్యాపారాలు అగ్రవర్ణాల చేతుల్లో బందీగా మారాయని అన్నారు. అంతేకాకుండా కమ్యూనిస్టులు దున్నే వాడిదే భూమి అనుకుంటూ అగ్రకుల రెడ్డి, కమ్మలు,బ్రాహ్మణ బనీయాల నుండి స్వాదీనం చేసుకిని దళిత బహుజన వర్గాలను వృత్తులకు పరిమితం చేసి రాజ్యాధీ కారాన్ని అనుభవిస్తున్నారన్నారు. అంబేద్కర్ ప్రజలకు అందించిన ఓటు అనే ఆయుధంతో దళిత బహుజన వర్గాలు ఉద్యమాలు చేసి రాజ్యాధికారం సాధించు కోవాలని కాన్సిరామ్ సూచించారని తెలిపారు. ఓటు మనదే అధికారం మనదే మనమెంత మందిమో మనకంత వాటా కోసం సామాజిక న్యాయం కోసం పోరుబాట సాగించాలని,కాన్సి రామ్ ఆశయాలను కొనసాగించాలని సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు శ్యామల్ నాయక్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరె రవి యాదవ్, పెరిక సంఘం జిల్లా నాయకులు మల్లి కార్జున్,లంబాడీ న్యాయవేదిక నాయకులు బాలాజీ నాయక్, మాల మహానాడు నాయకులు గుండాల నర్సయ్య, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**తాండూరు, మార్చ్ 15 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని అర్హులైన ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు మంజురవుతాయని సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి సహకారంతో బషీరాబాద్ మండలానికి 3,100 నూతన రేషన్ కార్డులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. దీంతో మండల ప్రజల తరపునుండి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపా. నూతన రేషన్ కార్డుల ద్వారా రేషన్ డీలర్ దుకాణాలలో ఆహార సరుకులను పంపిణీ చేశారు. ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పాఠశాలను సందర్శించిన షీటీం సిబ్బంది



**మనోహరాబాద్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లకల్ లో షీటీం అవగాహన సమావేశం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమంకు షీటీం సభ్యులు దేవిదాస్, రవి, స్వరూప, గంగారాణి పోలీస్ సిబ్బంది హాజరైనారు. విద్యార్థిని, విద్యార్థులకు ఆకతాయిల నుంచి ఎదురయ్యే సమస్యలను సుదీర్ఘంగా తెలిపినారు. బడిలో బడి బయట ఎలాంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపినారు. ఏ సమస్య వచ్చిన భయం లేకుండా తమకు తెలుపాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎలాంటి సమస్యలనైన ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు.

## పెట్రోల్ పంపులో ఫైర్ సేఫ్టీపై అవగాహన

### సిద్దిపేట ఫైర్ స్టేషన్ సిబ్బంది




**సిద్దిపేట, మార్చి 15 (నిఘా న్యూస్):** సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో నూతనంగా ప్రారంభించిన పోలీస్ పెట్రోల్ పంపులో సిద్దిపేట ఫైర్ స్టేషన్ సిబ్బంది పెట్రోల్ డీజిల్ పోసేటప్పుడు ఫైర్ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. ఏదైనా ఫైర్ అయితే ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలి. ఫైర్ ఎక్స్‌టింగుషర్స్ ఏ విధంగా ఉపయోగించాలి తదితర అంశాల గురించి పెట్రోల్ పంపులో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, పోలీస్ పెట్రోల్ పంపు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ






**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు శాంతినగర్(లెప్రసి కాలనీ) వాసులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం రిలయబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హిందూ మిత్ర యువజన సంఘంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీందర్ రెడ్డి హాజరై లెప్రసి జెడి జాన్ బాబు, ట్రస్ట్ డైరెక్టర్ రవి, తాజా మాజీ 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డితో కలిసి కుష్టు వ్యాధిగ్రస్తులకు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు చేతనైన సహాయం అందించి వారిని ఆదుకోవాలని సుమారు 550 మంది లెప్రసి కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడం గొప్ప విషయమని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రమేష్, హిందూ మిత్ర సంఘం అధ్యక్షుడు రాజు ,రఘు లేప్రసి కుటుంబాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అద్దంకిని కలిసిన డీసీసీ నేత పైళ్ల



**మోత్కూరు, మార్చి 15 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ గా నూతనంగా ఎన్నికైన అద్దంకి దయాకర్ ను కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో మోత్కూరు నాయకులు శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు,సుదగాని యాదగిరి,కొప్పుల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య కోసం రైతులు విధిగా నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య



**బెల్లంకొండ, మార్చి 15 (నిఘా న్యూస్):** మండలంలోని బెల్లంకొండ నాగిరెడ్డిపాలెం గంగిరెడ్డిపాలెం, నందిరాజుపాలెం గ్రామ రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదులో ఉన్న సాంకేతిక సమస్య ప్రస్తుతం తొలగించడం జరిగినది. కావున రైతులు, బెల్లంకొండ మండలంలోని ఇతర గ్రామాలలో ఇప్పటికి రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోని రైతులు ఆధార్, పట్టాధార్ పాస్ బుక్, ఆధార్ లింక్ అయిన మొబైల్ తో ఆయా గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి సకాలంలో నమోదు చేసుకోవాలని, సూచించందమైనది. రైతు సంక్షేమ పథకాలకు రైతు విశిష్ట సంఖ్య ముఖ్యం కావున వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య బెల్లంకొండ గ్రామ రైతు సేవా కేంద్రం లో రైతు విశిష్ట సంఖ్య నమోదు పర్యవేక్షణ సందర్భంగా తెలిపారు.

## వినియోగ దారులు తమ హక్కులను వినియోగించు కోవాలి



**మోత్కూరు, మార్చి 15 (నిఘా న్యూస్):** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మోత్కూరు పట్టణంలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమ్మడెల్లి పరుశురాములు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 15న నిర్వహిస్తామని,వినియోగదారుల రక్షణ,సాధికారత హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. వస్తు సేవలు, కొనుగోలు చేసే ప్రతి వ్యక్తికి వాటి నాణ్యత,స్వచ్ఛత,ధర, ప్రమాణాల గురించి సమాచారం పొందే హక్కు ఉంటుందని,వీటిలో ఏది లోపించినా వారు ఎప్పుడైనా ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ముఖ్యంగా మార్కెట్లో మోసపూరిత కార్యకలాపాలపై డిఫెన్స్ వినియోగ దారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరుస్తు సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఉర సారయ్య,సహాయ కార్యదర్శి కేశవల్ల రాజు,మర్రి కమల్ నాథ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ పటాన్చెరు

### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి





**సంగారెడ్డి, మార్చ్ 15 (నిఘా న్యూస్):** ఇంటర్ పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. పటాన్చెరు మండలం ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల , కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటులను, పరీక్షా నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు సౌకర్యార్థం తాగునీటి వసతితో పాటు ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాలల్లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### దామలచెరువు-నేంద్రగుంట..

# బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, నాని,ఎంపీ దగ్గుమళ్ళ

**చంద్రగిరి, మార్చి 15 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో దామలచెరువు–మొగరాల సర్కిల్లో సీసీ రోడ్డు, దామలచెరువు–నేంద్రగుంట బిటి రోడ్డును చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్థానిక నాయకుల సమక్షంలో శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో దామల చెరువు ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,గౌతమి,నాగూర్ బి,చంద్రగిరి నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు సావిత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తక్కువ సమయంలోనే పాకాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని ఎంపీ పేర్కొన్నారు. ఇంత త్వరగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో చంద్రగిరి ఎమ్మెల్యేకి అభినందనలు తెలియజేశారు. చంద్రగిరి నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,



ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు శ్రీకరం చుట్టారు. ముందుగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని,ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావుకు ఘన స్వాగతం కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పలికారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద పూర్ణకుంభంతో ఆలయ అధికారులు, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి




అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ రోడ్డును సుమారు 50 అడుగుల వెడల్పుతో 0.5కిలోమీటర్ల రోడ్డును రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,స్థానిక నాయకులు చలపతి నాయుడు, కోటి నాయుడు,చిన్నబ్బ నాయుడు,నాగరాజ నాయుడు,మధు నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘునాథ నాయుడు, మోహన్, కుమారస్వామి, పురుషోత్తం, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పగలు ఎండ రాత్రుల్లో చలి గాలులు

### మార్చి 24 నుండి పెరగనున్న ఉష్ణోగ్రతలు

**శామీర్ పేట, మార్చి 15 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో భిన్న వాతావరణం రాష్ట్రంలో కొద్ది రోజులుగా భిన్న వాతావరణం నెలకొంటుంది. పగలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, రాత్రుల్లో చల్లని గాలులు వీస్తున్నాయి. ఈ మారిన వాతావరణం కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వాతావరణ శాఖ అధికారిని శ్రావణి వెల్లడించారు. రాష్ట్రంలో కొద్ది రోజులుగా భిన్న వాతావరణం నెలకొంటుంది. పగలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, రాత్రుల్లో చల్లని గాలులు వీస్తున్నాయి. ఈ మారిన వాతావరణం కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా అటువైపు నుంచి వీస్తున్న గాలులతో పగటి పూట ఎండ, సాయంత్రం వేళల్లో వాతావరణం చల్లబడుతున్నదని వాతావరణ శాఖ అధికారిని శ్రావణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొడి వాతావరణం ఉన్న ప్రాంతాల నుంచి గాలులు వీచడం వల్ల గాలిలో తేమశాతం తగ్గుతున్నదని పేర్కొన్నారు. ఈ వాతావరణం ఈ నెల 19 వరకు కొనసాగుతుందని, 18, 19 తేదీల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.



అలాగే మార్చి 24 తేదీ నుండి 40 శాతం వేడితో ఈదురు గాలులతో కూడిన విపరీతమైన ఒత్తిడి గాలులు వీస్తాయి. పిల్లలు, వృద్ధులు ఇండ్లలో నుండి ఉదయం తొమ్మిది గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటలకు మాత్రమే బయటకు వెళ్ళాలని అలాగే ద్విచక్ర వాహన దారులు రోడ్లపైకి వచ్చే వారు హెల్మెట్ లు ధరించి బయటకి రావాలని నిపుణులు అంటున్నారు. వడ దెబ్బ తగిలిన వారు మాత్రం చల్ల చల్లని నిమ్మరసం సేవించాలని అలాగే ఎక్కువగా సీతాపనియాలను సేవించాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

### అసత్య ప్రచారాలు మానుకొండి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి

**ముస్తాబాద్, మార్చి 15 (నిఘా న్యూస్):** దళిత వ్యతిరేక పార్టీ అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బాల్ రెడ్డిఆధ్వర్యంలో నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాల్రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో దళితుల పట్ల ఎంత వివక్ష చూపించారో అందరికీ తెలుసునని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళిత బిడ్డను అసెంబ్లీ స్పీకర్ ను చేస్తే జీర్ణించుకోలేక అవమానించే పద్ధతిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు సహించరానిదని మండి పడ్డారు. శాసనసభనే అవమానించే పద్ధతిలో మాట్లాడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకుంటే మీకు తప్పుగా అనిపిస్తుందా. బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని దహనం చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. దళితున్ని సీఎం చేస్తానని చెప్పి మోసం



చేసింది ఎవరని ప్రశ్నించారు. మీ నాయకుడి మెప్పు కోసం ధర్నాలు చేయడం దిష్టిబొమ్మ దహనం అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, బాల్ రెడ్డి, తలారి నర్సింలు, యూత్ అధ్యక్షుడు రంజాని నరేష్,భాను,డైరెక్టర్ సత్తన్న, రమేష్,గన్నే భాను, శ్రీనివాస్,ఆంజనేయులు, దికొండ దశరథం,డాకూరి మహేందర్, నయీమ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డీలర్లకు ఆర్టిఏ అధికారుల కౌన్సిలింగ్

**శ్రీకాళహస్తి, మార్చ్ 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మోటర్ వాహనాల తనిఖీ కార్యాలయంలో ట్రాక్టర్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ట్రాక్టర్ డీలర్లు అందరూ ట్రాక్టర్లని డెలివరీ చేసేటప్పుడు ఖచ్చితంగా వాహన రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మాత్రమే డెలివరీ ఇవ్వాలని, అలాగే వాహన నంబర్ ప్లేట్లు తొందరగా వాహనానికి బిగించే ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నందు చాలా ట్రాక్టర్లు నంబర్లు లేకుండా తిరుగుతున్నట్లు గమనించామని ఇకమీదట డీలర్ల తప్పిదం వల్ల రిజిస్ట్రేషన్ నంబర్లు లేకుండా ట్రాక్టర్లు తిరిగిన, డీలర్లపై అలాగే ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. ట్రాక్టర్లకు సరైన రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగునప్పుడు ఏదైనా ప్రమాదం సంబంధించిన ఎడల వాహనమునకు లేదా ప్రమాదంలో గాయపడిన లేదా చనిపోయిన వ్యక్తులకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ఇన్సూరెన్స్ రాదని, కావున ప్రతి ఒక్క ట్రాక్టర్ యజమాని వాహనమునకు నంబరు ప్లేట్ అమర్చుకోవాలని తెలిపారు. గత సంవత్సరం జరిగిన ఒక ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోవడం జరిగిందని ఆ ట్రాక్టర్ ను సరి అయిన రిజిస్ట్రేషన్ లేకుండా డెలివరీ చేసినందుకు ఆ డీలరుకు లక్ష రూపాయలు అపరాదం విధించడం జరిగిందని కావున డీలర్లు అందరూ రవాణా శాఖ వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను అమ్మాలని తెలియజేశారు. అలాగే ట్రాక్టర్ ట్రైలర్ల యజమానులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని, వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు వాహనంలో ఉంచుకోవాలని




తెలిపారు. వాహన తనిఖీ సమయంలో వాహన మనకు సంబంధించి అన్ని రికార్డులు చూపాలని అలాగే వాహనం నడిపే డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. వ్యవసాయానికి వాడే ట్రాక్టర్ ట్రైలర్లను ఎటువంటి పరిస్థితుల్లోనూ వాణిజ్యపరంగా వాడరాదని తెలియజేశారు. వాణిజ్యపరంగా వాడు ట్రాక్టర్లకు సకాలంలో టాక్స్ లు చెల్లించండి, ఇలా టాక్సులు చెల్లించని యెడల తనిఖీలలో పట్టుబడితే 200 శాతం పెనాల్టీ విధిస్తామని తెలిపారు. ఈ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

# వర్గీకరణ అయ్యేంతవర ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలి

### ఎం ఎస్ పి జిల్లా నాయకులు

### కనకపూడి శీను మాదిగ

**మధిర, మార్చి 15 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యేంత వరకు అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలని ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కనకపుడి శీను మాదిగ డిమాండ్ చేశారు. శనివారం తహశిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు ఐదో రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కనకపుడి శీను మాదిగ మాట్లాడుతూ, వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. ఈ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి మరోసారి మాదిగలకు తీరని అన్యాయం చేశాడని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో




మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజ మాదిగ, పార్శిపు ఏనూక మాదిగ, తేల్లూరి రాజా రత్నం మాదిగ, రామారావు, పల్లె కంటి స్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగారంలో మహిళల కోసం జాబ్ మేళా

### పదవ తరగతి ఆపై చదివిన మహిళా యువతకు ఉద్యోగ అవకాశాలు



నాగారం మార్చి 15 (నిఘా న్యూస్) నాగారం మున్సిపాలిటీ పరిదిలోని ముప్పు ఎల్లారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాగారం మునిసిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మహిళలకు జాబ్ మేళా కార్యక్రమం. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాగారం పట్టణంలోని ప్రజలు అందరూ తెలుసుకోవాల్సింది ఏమనగా పదవ తరగతి చదివి, వయస్సు 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరముల వరకు గల మహిళలకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఆదాబ్ హైదరాబాద్ పేపర్ నిర్వాహకుల సహకారంతో మార్చి 23 ఆదివారం 2025 నాడు నాగారం బస్ స్టాండ్ వద్ద గల ముప్పు ఎల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఫాక్స్కాన్ కంపెనీకి చెందిన అధికారులతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముప్పు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కంపెనీలో పని చేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత అయి, ఆ పై చదివిన మహిళలు అవసరమని ఈ కంపెనీలో మూడు షిఫ్ట్ లు ఉంటాయని 8 గంటల ఉద్యోగం చేయవలసి ఉంటుందని తెలిపారు. నాగారం పట్టణం చుట్టుపక్కల ప్రాంతం ప్రజలు ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని, ఈ కార్యక్రమానికి వచ్చే మహిళలు 10వ తరగతి ఆ పైన చదివిన వారికి, జాబులో అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే మహిళలు చదివిన సర్టిఫికెట్ల ఒరిజినల్ కాపీలు, చదివిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు ఒక సెట్టు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ అవకాశం పైన తెలిపిన వయసు వారు వినియోగించుకొని, ఉద్యోగం పొందాలని ఆయన మహిళా యువతను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉన్నతమైన స్థానాలు కల్పిస్తున్నామని, ఈ జాబ్ మేళా వలన మహిళలకు పెద్ద అవకాశాలు వస్తున్నాయని, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అన్నదాతల కష్టాన్ని కాపాడేందుకు ప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మార్చి 15 (నిఘా న్యూస్):** సాగర్ జలాలు కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు అందేలా సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ చింతకాని మండలంలో పర్యటించారు. అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చొని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచలో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంధాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మళ్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట ఎంతో లాభదాయకమని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండదని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభుత్వం పంటకు సబ్సీడీ కూడా యిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి సరఫరా సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్‌సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ ఆందోళన పడవద్దని సూచించారు. సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని, సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర, ఇరిగేషన్ ఇఇ రామకృష్ణ, ఏఇ లు మహేష్, సురేష్, సందీప్, ట్రాన్స్కో ఏఇ ఉమామహేశ్వరి, మండల తహసీల్దార్ ఆనంతరాజు, ఏఇఓ కల్యాణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా

### భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి



భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు, కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ కప్‌కు ఎంపిక కావడానికి నేను న్యాయం చేయలేకపోతున్నానని భావించి నేను నిరాశకు గురయ్యాను. నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయానని బాధపడ్డాను. ఆ తర్వాత మూడు సంవత్సరాలు నన్ను ఎంపిక చేయలేదు. కాబట్టి, నా అరంగేట్రం కంటే జట్టులోకి తిరిగి వచ్చే మార్గం చాలా కష్టమని నేను భావిస్తున్నాను. 2021 T20 ప్రపంచ కప్ తర్వాత జట్టు నుండి తొలగించిన తర్వాత తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసిపోవచ్చని వరుణ్ భావించినట్లు తెలిపాడు. రెండవ అవకాశం లభిస్తుందనే హామీ లేకుండా తాను ఎలా మార్పును ఎదుర్కోవలసి వచ్చిందో.. కష్టపడి పనిచేయాల్సి వచ్చిందో వివరించాడు. '2021 సంవత్సరం తర్వాత నేను నా గురించి చాలా విషయాలు మార్చుకోవాల్సి వచ్చింది. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను. సెలెక్టర్లు నన్ను తిరిగి పిలుస్తారో లేదో తెలియకపోవడం కష్టంగా ఉంది. మూడవ సంవత్సరం తర్వాత, అంతా అయిపోయిందని నాకు అనిపించింది. మేము ఐపీఎల్ గెలిచాము, ఆపై నాకు కాల్ వచ్చింది. దీనితో నేను చాలా సంతోషించాను అని తెలిపాడు.

## ధోనీ కెప్టెన్సీ అద్భుతం..

# ధోనీది మాస్టర్ మైండ్స్

### వెంకటేశ్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకరు కోల్ కతా నైట్ రైడర్స్ కి చెందిన వెంకటేశ్ అయ్యర్.. గతేడాది ఐపీఎల్ టైటిల్ సాధించడంలో తను కీలకపాత్ర పోషించాడు. బ్యాట్ తో మెరుపులు మెరిపించడంతోపాటు, బౌలింగ్ లోనూ ఒక చేయి వేయగల సిసలైన ఆల్ రౌండర్ తను. అందుకే రూ.23.75 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి కేకేఆర్ అతడిని కొనుగోలు చేసింది. రిషభ్ పంత్ (రూ.27 కోట్లు), శ్రేయస్ అయ్యర్ (రూ.26.75 కోట్లు) తర్వాత అత్యంత ఖరీదైన ప్లేయర్ గా తను నిలిచాడు. ప్రజెంట్ కేకేఆర్ కెప్టెన్ గా వెటరన్ అజింక్య రహానేను ప్రకటించినా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంకటేశ్ ను వైస్ కెప్టెన్ గా నియమించారు. ఇక గతంలో కెప్టెన్సీకి సంబంధించి చెన్నై సూపర్ కింగ్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ఎధోనీ నుంచి 2023లో తను నేర్చుకున్న విషయాన్ని వెంకటేశ్ పంచుకున్నాడు. చెన్నైతో మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఒక ఫీల్డర్ స్థానాన్ని మార్చి తనను ఔట్ చేసినట్లు వెంకటేశ్ తెలిపాడు. నిజానికి ఆ మ్యాచ్ లో 4 బంతుల్లో 9 పరుగులు చేసిన తను.. దీపక్ చాహర్ బౌలింగ్ తో తర్వాతి బంతి కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. అయితే ఇంతలో డీప్ స్క్వేర్ లెగ్ లో ఉన్న ప్లేయర్ ను మార్చి, అతడి స్థాన్నాని షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా పెట్టాడని పేర్కొన్నాడు. అది కూడా కొంచెం ఎడంగా పెట్టినట్లు గుర్తు చేసుకున్నాడు. అయితే ఆ తర్వాతి బంతికే తను నేరుగా ఆ ఫీల్డర్ చేతిలోకి బంతిని కొట్టి ఔటైనట్లు పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనీతో ఈ విషయంపై సంప్రదింపులు జరిపానని, ధోనీ చెప్పిన విషయం విని తను షాక్ కు గురైనట్లు తెలిపాడు. అప్పటికే తన బ్యాటింగ్ పై ఒక అంచనాకు వచ్చిన ఎంఎస్ ధోనీ.. ఫీల్డింగ్ లో మార్పులు చేసినట్లు మ్యాచ్ ముగిసిన అనంతరం తనతో చెప్పినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. తను బంతిని కొడుతున్న విధానం, యాంగిల్ ను చూసి, ఫీల్డర్ ను అక్కడ మోహరించినట్లు వెల్లడించాడు. అప్పటికే ఈ విషయాన్ని పదే పదే రీప్లేలో కెమెరాల్లో ప్రసారం అవుతుందని గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి బ్యాటర్ల బలానికి అనుగుణంగా ఫీల్డర్లను పెట్టి, ధోనీ పై చేయి సాధించినట్లు వెంకటేశ్ పేర్కొన్నాడు. ఇక ఐపీఎల్ ఈనెల 22 నుంచి ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ గా కేకేఆర్ బరిలోకి దిగుతోంది. ఈడెన్ గార్డెన్స్ లో జరిగే ఈ మ్యాచ్ లో మూడుసార్లు ఫైనలిస్టు.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. తర్వాతి రోజు హైదరాబాద్ కు చెందిన ఫ్రాంచైజీ సన్ రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగనుంది. ఉప్పల్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో సన్ రైజర్స్ తలపడనున్నారు. అలాగే అదే రోజు చెన్నై తో ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చు కోనుంది.

## రోహిత్ శర్మకు ప్రమోషన్..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## ఈసారి మరింత బలంగా టైటాన్స్

ఐపీఎల్లో 2022లో ప్రవేశించిన గుజరాత్ టైటాన్స్ జట్టు.. కొద్ది కాలంలోనే తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆడిన తొలి సీజన్‌లో నే విజేతగా నిలిచిన టైటాన్స్.. తర్వాత సీజన్లో రన్నరప్ గా నిలిచింది. ఇక గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంలో నిరాశపర్చింది. తొలి రెండు సీజన్లలో అటు బ్యాట్, ఇటు బంతి తో కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా జట్టును ముందుకు నడిపించాడు. గత సీజన్‌లో అతను వెళ్లిపోవడంతో శుభమాన్ గిల్ సారథ్య బాధ్యతలు మోశాడు. ఇక గతేడాది మెగావేలంలో తాము ఎక్కడైతే బలహీనంగా ఉన్నామో, అక్కడ ఫోకస్ పెట్టి,మెరికల్లాంటి ప్లేయర్లను కొనుగోలు చేయడం ప్లస్ పాయింట్. పేపర్‌పై చూస్తే చాలా బలంగా కనిపిస్తున్న టైటాన్స్, మైదానంలో అలాంటి ప్రదర్శన చేయాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. గతేడాది మెగావేలం సందర్భంగా కొంతమంది కీలక ప్లేయర్లను వదిలేయక తప్పలేదు.డేవిడ్ మిల్లర్, మోహిత్ శర్మ, మహ్మద్ షమీ, నూర్ అహ్మద్ లాంటి వాళ్లను రిలీజ్ చేసి,వేలంలో జోస్ బట్లర్, కగిసో రబాడ, గ్లెన్ ఫిలిప్స్‌లతో పాటు కొంతమందిని కొనుగోలు చేసింది. జట్టు బ్యాటింగ్ విషయానికొస్తే కెప్టెన్ గిల్, బట్లర్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, గ్లెన్ ఫిలిప్స్, షారూఖ్ ఖాన్‌లతో పటిష్టంగానే ఉంది.ఆల్ రౌండర్‌గా రషీద్, వాషింగ్టన్ సుందర్ అటు బ్యాట్ తోనూ, ఇటు బంతితోనూ సత్తా చాటగలరు. ఇక బౌలింగ్ విషయానికొస్తే భారత పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ,ఇషాంత్ శర్మలతోపాటు విదేశీ ప్లేయర్లు రబాడ, గెరాల్డ్ కొయెట్జీలతో బలంగా కనిపిస్తోంది. సరైన కూర్పుతో ముందుకు వెళితే నాకౌట్‌లోకి ఈజీగా వెళ్లగలుగుతుంది.వేలానిక ముందు మిల్లర్‌ను రిలీజ్ చేసి టైటాన్స్ తప్పు చేసిందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మిడిలార్డర్లో తను వేగంగా పరుగులు సాధించి, ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం అతని సొంతం.అలాంటి ప్లేయర్ ప్రస్తుతం జట్టులో లేడు. అయినప్పటికీ టాపార్డర్‌లో మాత్రం బట్లర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లతో ప్రమాదకరంగా ఉంది. అతను స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ప్రత్యర్థులకు గడ్డుకాలమే. ఏదేమైనా మరోసారి ఈ సీజన్ లో టాప్-2లో ఉండాలని ఆ జట్టు టార్గెట్ పెట్టుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**గుజరాత్ టైటాన్స్ పూర్తి స్క్వాడ్:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, గ్లెన్ ఫిలిప్స్, షారుక్ ఖాన్, రాహుల్ తేవాటియా, నిషాంత్ సింధు, షెర్ఫేన్ రూథర్ ఫర్డ్, మహిపాల్ లోమ్రోర్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, అర్షద్ ఖాన్, జయంత్ యాదవ్, కరీం జనత్, వాషింగ్టన్ సుందర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, జోస్ బట్లర్, గెరాల్డ్ కోయెట్జీ, మనవ్ సుథార్, గుర్నూర్ బ్రార్, ఇషాంత్ శర్మ, కగిసో రబాడ, కుల్వంత్ ఖేజ్రోలియా, ప్రసిద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్.

## నటి హానీ రోజ్‌పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా



నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇంస్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఆ ఇద్దరు నిర్మాతలకు హ్యాండిచ్చిన సన్నిడియోల్



బాలీవుడ్‌లో ఏ హీరో కు ఎప్పుడు టైమ్ వస్తుందో చెప్పడం కష్టం. అగ్ర కథానాయకులుగా రాణించిన వారు... ఒక్కసారిగా తెర మాటుకు వెళ్ళిపోతుంటారు. 'ఇక ఈ హీరో పని అయిపోయింది' అనుకున్న సమయంలో సీనియర్ హీరోలు ఊహించని విజయంతో తెర మీదకు వస్తున్నారు. ప్రస్తుతం సన్నీ డియోల్ పరిస్థితి ఇదే. సన్నీ డియోల్ కు ఇక విజయం దక్కడం కష్టమని అంతా అనుకుంటున్న టైమ్ లో 'గదర్ -2' సినిమాతో అమాంతంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరి 'సన్నీ ఈజ్ బ్యాక్' అనిపించుకున్నాడు. అయితే 'గదర్ -2' సక్సెస్ తర్వాత సన్నీ డియోల్ ప్రాధాన్యతలు మారిపోయాంటూ కొందరు వాపోతున్నారు. 'గదర్ -2' చిత్రానికి ముందు సన్నీ కొన్ని సినిమాలు అంగీకరించాడు. అందులో ఒకటి 'సూర్య'. ఇది మలయాళ చిత్రం 'జోసఫ్'కు రీమేక్. కమల్ ముకుత్ నిర్మిస్తున్న ఈ సినిమా దాదాపు ఎనభై శాతం షూటింగ్ అయిపోయింది. కానీ నిర్మాణపరంగా జరిగిన జాప్యంతో ఈ మూవీ వెనక్కి వెళ్ళిపోయి 'గదర్ -2' ముందు కొచ్చింది. 'గదర్ -2' తర్వాత 'సూర్య' ను పూర్తి చేస్తానని సన్నీ చాలా సార్లు చెప్పారు. కారణాలు ఏవైనా... అది మాత్రం జరగలేదు. విశేషం ఏమంటే మలయాళ చిత్రం 'జోసఫ్' ను తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ రీమేక్ చేశారు. తెలుగులో దీనిని 'శేఖర్' పేరుతో రాజశేఖర్ రీమేక్ చేయగా, జీవిత డైరెక్ట్ చేసింది. బట్.. మూవీ ఇక్కడ పరాజయం పాలైంది. సన్నీ డియోల్ పక్కన పెట్టిన మరో ప్రాజెక్ట్ 'బాప్'. ఈ సినిమా కూడా 'గదర్ -2' కంటే ముందుదే! సహజంగా ఏ హీరో నటించిన సినిమా అయినా విడుదలై ఘన విజయం సాధించగానే అతను నటించిన చిత్రాలు పాతవి ఆగిపోయి ఉంటే... ఓ ఊపులో అవీ జనం ముందుకు వచ్చేస్తుంటాయి. కానీ సన్నీ డియోల్ విషయంలో మాత్రం అలా జరగడం లేదు. 'బాప్' సినిమాలో సన్నీ తో పాటు సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, మిథున్ చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తయిపోయిందని, ఈ సీనియర్ స్టార్స్ కాంబోలో కొన్ని సన్నివేశాలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉందని దర్శకుడు అహ్మద్ ఖాన్ చెబుతున్నాడు. కానీ సన్నీ డేట్స్ కేటాయించక పోవడం వల్లే జాప్యం జరుగుతోందని ఆయన వాపోతున్నాడు.

## పవన్‌కళ్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన ప్రకాశ్‌రాజ్



జనసేనాని పవన్ కళ్యాణ్ చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పలు విషయాల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే తమిళనాట హిందీని తమపై రుద్దుతున్నారని హడావిడి చేస్తున్న కొందరి గురించి కామెంట్స్ చేశారు. అంటే పరోక్షంగా తమిళనాడు అంశాన్ని ప్రస్తావించారు. అన్ని దేశ భాషలే కదా. తమిళనాడులో హిందీ వద్దని అనడం ఎంత వరకు కరెక్ట్. మరి తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి.. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? మనం భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి.. బహుభాషలే దేశానికి మంచిది అంటూ పవన్ కళ్యాణ్ కామెంట్ చేశారు. అంతేకాదు తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు.దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. ఏ రాష్ట్రంలో అయిన ముస్లింలు అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దని అనలేదు. హిందువులు మాత్రం దేవాలయాలలో సంస్కృత మంత్రాలు చదవొద్దని చెబుతుంటారు. ముస్లింలని చూసి హిందువులు చాలా నేర్చుకోవాలి. రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా అన్నారు పవన్ కళ్యాణ్. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయకండి. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం అని పవన్ అన్నారు. అయితే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకి ప్రకాశ్ రాజ్ తనదైన శైలిలో స్పందించారు. మీ హిందీ భాషను మా మీద రుద్దకండి', అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదు, 'స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం', అని పవన్ కళ్యాణ్ గారికి 'ఎవరైనా చెప్పండి ప్లీజ్' అంటూ ప్రకాష్ రాజ్ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ గతంలో కూడా పవన్ కళ్యాణ్‌కి కౌంటర్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. తిరుమల లడ్డూ వ్యవహారం, సనాతన ధర్మం విషయంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ప్రకాశ్ రాజ్ పంచ్ లు ఇచ్చాడు. ఇక తాజాగా హిందీ భాష అంశంపై చేసిన వ్యాఖ్యలకు కూడా జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాష్ రాజ్ కౌంటర్ ఇచ్చారు.


## ఆమెలో నాకు అదే నచ్చింది



### కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పిన అమీర్‌ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్. సినిమాలతో పాటు తన వ్యక్తిగత జీవితంతోనూ నిత్యం వార్తల్లో నిలుస్తోన్న ఆయన ఇప్పుడు మరోసారి నెట్టింట ట్రెండ్ అవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు పెళ్లి చేసుకుని, తన ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన ఆమిర్ ఖాన్ జీవితంలోకి మళ్లీ కొత్త ప్రేమ ప్రవేశించిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఆమీర్ ఖాన్ ఓ యువతితో డేటింగ్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. ఆమె పేరు గౌరి. ఆమీర్ ఖాన్ రీసెంట్ గా తన 60వ పుట్టినరోజు సందర్భంగా కొత్త స్నేహితురాలిని పరిచయం చేశాడు. ఇప్పుడు గౌరి ఆమిర్ ఖాన్ లో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించింది. ఈకామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ముందుగా ఆమీర్ ఖాన్ మాట్లాడుతూ.. గౌరీలో తనకు నచ్చిన విషయాన్ని వెల్లడించాడు. 'నన్ను ప్రశాంతంగా ఉంచే, నాకు పీస్ ను ఇచ్చే భాగస్వామి కోసం నేను వెతుకుతున్నాను.' గౌరికి ఆ లక్షణాలు ఉన్నాయి అనిఆమీర్ ఖాన్ అన్నారు. అలాగే గౌరీ మాట్లాడుతూ.. 'నాకు మంచి వాడు, సౌమ్యుడైన, శ్రద్ధగల వ్యక్తి అవసరం.' "అప్పుడు నేను ఆమీర్ ఖాన్ ను కలిశాను" అని గౌరి తెలిపింది. ఆమీర్ ఖాన్ , గౌరీ 25 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసు. 25 సంవత్సరాలుగా తెలిసినప్పటికీ ఇద్దరి మధ్య అంతగా మాటలు ఉండేవి కాదు. "మేము ఒకటిన్నర సంవత్సరం క్రితం మళ్ళీ పరిచయమయ్యాము" అని ఆమీర్ ఖాన్ అన్నారు. గౌరి బెంగళూరులో పెరిగింది. అతను సౌత్ సినిమాల అభిమాని. ఆమె పెద్దగా హిందీ సినిమాలు చూడలేదు. గౌరీ ఏడాది క్రితం ఆమీర్ నటించిన 'దిల్ చాహ్తే హై', 'లగాన్' సినిమాలు చూసిందట. ఇక ఆమీర్ ఖాన్ మార్చి 14, 1965న జన్మించాడు. అదేవిధంగా, గౌరి ఆగస్టు 21, 1978న జన్మించింది. ఇద్దరి మధ్య దాదాపు 14 సంవత్సరాలగ్యాప్ ఉంది. ఈ విషయం గురించి బాలీవుడ్ లో చాలా చర్చ జరుగుతోంది.

## రాబిన్‌హుడ్ చిత్రంలో డేవిడ్‌వార్నర్ ఫస్ట్‌లుక్




హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అతిథి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాబిన్‌హుడ్ చిత్రంలోని వార్నర్ ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇవాళ విడుదల చేసింది. 'బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు స్వాగతం' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతోంది. భీష్మ సినిమా తర్వాత నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల కథానాయిక. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ తగ్గరపడుతుండటంతో వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇక ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని వెంకీ కుడుముల ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## నా భర్త రెండో పెళ్లి చేసుకున్నాడు

### నాకు నా పిల్లలకు నాయ్యం చేయండి

### మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు ఓ మహిళ నిరసన

**శేరిలింగంపల్లి, మార్చి 15 (నిఘా న్యూస్):** ప్రేమించి పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత నా భర్త నన్ను వదిలి మరో అమ్మాయితో వెళ్లాడని నాకు న్యాయం చేయాలని ఓ మహిళా శనివారం మియాపూర్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన వక్తం చేసింది. అనంతరం ఆమె విలేకరులతో మహిళా మాట్లాడుతూ విజయవాడ కు చెందిన పద్మా,బి. గంగాధర్ ఎర్రగడ్డలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ప్రేమించుకొని పెద్దల అంగీకారంతో 2013 అక్టోబర్ 17 న పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నామని తెలిపారు.దీప్తి శ్రీనగర్ కాలనిలో నివాసం ఉంటుంది.నాభర్త పెళ్ళై పిల్లలు అయ్యే వరకు నాతో ప్రేమగా ఉన్నారని అన్నారు. భర్త తమ్ముడు పెళ్లి అయ్యాక అత్త మామలు కట్నం తీసుక రాలేదని వేధింపులకు గురి చేశారని అన్నారు. అప్పటి నుండి నా భర్త మారిపోయారని 2021 జూన్ లో నన్ను పిల్లలను విడిచి వెళ్లిపోయారని అన్నారు. విజయవాడలో కేసు నమోదు చేశానని కోర్టులో కేసు సంబంధించిన నోటీసులకు కూడా స్పందించ లేదన్నారు.తప్పుడు అడ్రస్ లు ఇచారని అన్నారు. మరల నా భర్తే నాకు విడుకాలకు నోటీసులు పంపించారాని అన్నారు. ఫిబ్రవరి నెలలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో నా భర్త గంగాధర్ మిస్సింగ్ అయ్యాడని పిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు గంగాధర్ ను తీసుక వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా పిల్లను నన్ను పట్టించుకోకుండా. మరో అమ్మాయితో ఉన్నాడని ఆరోపించింది. పలుమార్లు పోలీసులకు నా సమస్య చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భర్త గంగాధర్ పై చీటింగ్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. నాకు నా పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భార్య ప్రతి రోజు గొడవల కారణంగా నేను వదిలి వెళ్లానని పలు మార్లు నాపై కేసులు పెట్టిందని అన్నారు. కోర్టులో కేసు విచారణ జరుగుతుందని కోర్టు ఏమి చెపితే ఆలా నేను నడుచు కుంటానని పద్మ భర్త గంగాధర్ తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ పై తగ్గింపును సద్వినియోగం చేసుకోండి

### ఘట్కేసర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని



**ఘట్‌కేసర్, మార్చి15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై 25శాతం తగ్గింపు చేశారని ఘట్కేసర్ మాజీ చైర్మన్ ముల్లి పావని అన్నారు. శనివారం నాడు తన వ్యక్తిగత కార్యాలయం నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్కీమును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎల్ఆర్ఎస్ పై 25శాతం తగ్గింపు ల్యాండ్ రెగ్యులర్ స్కీమ్ ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని ఆమె వివరించారు. ఓపెన్ ప్లాట్లు ఉన్నవారికి మంచి అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ మున్సిపల్ కార్యాలయంలో కట్టుకోవాలని, ఇందుకోసం ప్రత్యేక క్యాబిన్ ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## పదో తరగతి బాలికలకు..

# సైకిళ్లు పంపిణీ చేస్తాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మార్చి 15(నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ సైకిల్ అవసరం ఉన్న బాలికలు అందరికీ సైకిళ్లను అందిస్తామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా వందమంది ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను అందజేశారు. కరీంనగర్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. బాలికలకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలు భారం కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అని అన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కిశోర శక్తి, భేటీ బచావో భేటీ పడావో, జన్మోత్సవ్, ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆడపిల్లలకు అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఆడపిల్ల ఉన్న ఇల్లు పండగ వాతావరణంలో ఉంటుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్ అందిస్తామని తెలిపారు. బాలికల హాస్టల్‌లో వాషింగ్ మిషన్ వంటి ఉపకరణాలు అందిస్తామన్నారు. భేటీ బచావో బేటి పడావో లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. అంతకుముందు ఇక్కడ పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా పాఠశాలకు దూరంగా ఉండి సైకిల్ లేని వారిని గుర్తించి వంద మందికి సైకిల్ అందజేస్తున్నామని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆడపిల్లల స్వీయ రక్షణకు పోలీస్ శాఖ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ శోభారాణి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఎస్బిఐ ఏజిఎం ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రీ దేవాలయ మహా సంప్రోక్షణ


### వేద బ్రాహ్మణులచే ఘనంగా వేడుకలు

**శామీర్‌పేట, మార్చి 15 (నిఘా న్యూస్):** శ్రీ గాయత్రీ దేవాలయ మహా సంప్రోక్షణ వేద బ్రాహ్మణులచే ఘనంగా నిర్వహిస్తున్నారు. శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో మహాగణపతి, శివ పంచాయతన, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర స్వామి, నవగ్రహ పరివృత గాయత్రీ దేవాలయ మహా సంప్రోక్షణ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, శిశుపరివ్రజక డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర సేవాసమితి, సనాతన గురు సాంప్రదాయ ప్రతిష్ఠానము వారి సంయుక్త నిర్వహణలో మహా సంప్రోక్షణ వేద బ్రాహ్మణులచే అట్టహాసంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌విఎల్ ఎన్.మూర్తి మాట్లాడుతూ శ్రీ గాయత్రీ మహా క్షేత్రము గణపతి, శివ, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, రాఘవేంద్ర, నవగ్రహదేవతలతో కొలువుదీరిన ఈ దేవాలయము ప్రతిష్ఠ జరిగి 20 ఏళ్లు పూర్తయిన శుభ తరుణంలో మహా సంప్రోక్షణ, బ్రహ్మకళశాభిషేకములు, దేవాలయ కుంభాభిషేకములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమాలను శతాధిక ప్రతిష్ఠాచార్య, చతుర్వేది డాక్టర్ వంశీకృష్ణ ఘనపాఠి పర్యవేక్షణలో ఆలయ సాంప్రదాయాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి గణపతి వందనం, పీఠపూజ, షట్పాత ప్రయోగః, దీక్షాహెూమం, పంచవింశతికలశ సపనమ్, మూలమంత్ర హెూమః, దీక్షాహెూమం, మండల దేవతా హెూమం నవగ్రహ హెూమం మధ్యాహ్నం బ్రహ్మ కలశ దేవతా హెూమం, ప్రధాన దేవతా మూలమంత్ర హెూమం, కళాహెూమం, రుద్రహెూమః నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. చివరి రోజైన ఆదివారం గణపతి వందనం షట్పాత్రప్రయోగః, దీక్షాహెూమః, శాన్తిపౌష్టికహెూమ, గాయత్రీ మంత్ర హెూమం మహాపూర్ణాహుతి కలశోద్వాసనమ్, 11 గంటలకు బ్రహ్మ కలశాభిషేకము, శిఖరములకు కుంభాభిషేకము, అవభృథః, దక్షిణాదానమ్ 12 గంటలకు ధర్మదర్శనమ్, ఆశీర్వచనమ్, ప్రసాద వినియోగః తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవతామూర్తులను సేవించి తరించాలని ఆయన కోరారు.



## శాసనమండలి నుంచి బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, మార్చి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ శాసన మండలి నుంచి టిఆర్ఎస్ ఎమ్మెల్సీలు వాకౌట్ అయ్యారు. కేసీఆర్ పై సీఎం రేవంత్ వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ వాకౌట్ అయింది. 15 నిమిషాల నుంచి సీఎం రేవంత్ ప్రసంగానికి టిఆర్ఎస్ ఎమ్మెల్సీలు అడ్డు వస్తుండడంతో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ప్రభుత్వ బడుల్లో ఏఐ చదువు ప్రారంభం

### ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్

ధర్మపురి, మార్చి 15 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింహులపల్లి, కొత్తూరు గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ విద్యను ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సాయంతో విద్యను అందించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం పైలట్ ప్రాజెక్టుగా పెద్దపల్లి జిల్లాలోని 15పాఠశాలలను ఎంపిక చేయగా ధర్మారం మండలంలో నర్సింహులపల్లి, కొత్తూరు ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేశారు. మండల విద్యాధికారి పి.ప్రభాకర్ నర్సింహులపల్లి, కొత్తూరు హైస్కూల్ ఆవరణలో ఏఐ చదువుల కోసం కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింహులపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఓ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదో తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యాశాఖ ఏఐ సాయంతో విద్యాబోధన చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని, దీని ద్వారా విద్యార్థులు భాషపై పట్టు సాధించి చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా,గణితంలో చతుర్విద ప్రక్రియల్లో కూడా నైపుణ్యం సాధిస్తారన్నారు. వారిలో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. ప్రత్యేక సాఫ్ట్ వేర్ సాయంతో రూపొందించిన ఏఐ కార్యాచరణ పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తుందన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దొంగతుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రవీందర్, కె.సత్యం, సతీష్ కుమార్, చెన్నారెడ్డి, ఆనంద్, అమ్మ ఆదర్శకమిటీ చైర్ పర్సన్లు రజిత, లక్ష్మీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## మార్చి 24న... ఛలో పార్లమెంట్ ను విజయవంతం చేయండి

### తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్



**అంబర్‌పేట, మార్చ్ 15(నిఘా న్యూస్):** రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికై మార్చి 24న చలో పార్లమెంట్ కు ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్ డబ్ల్యూఎఫ్) కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం అంబర్ పేట జోన్ పరిధిలోని కార్మిక అడ్డాలలో సిఐటియు నాయకులు పర్యటించి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర సహాయ కార్యదర్శి కె.అజయ్ బాబు, జి.రాములు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు ఆటో, కారు, డిసిఎం, లారీ, ట్రాలీ, మినీ డిసిఎం, టాటా ఎసి, ట్రాక్టర్, అంబులెన్స్, స్కూలు బస్సు, ట్రక్కు, ప్రొక్లైనర్, వరికోత మిషన్, జెసిపి బోర్ బండి, టూరిస్ట్ బస్సు, ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు, క్లీనర్స్, మెకానికులు అధిక సంఖ్యలో చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రవాణా రంగంలో, ఈ రిక్షా మొదలుకొని ఆటో, టాక్సీ, లారీ, ప్రైవేట్ బస్సు, ఆర్టీసీ వగైరాలన్నీ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఈ దుస్థితికి కారణమని, ఈ పరిస్థితులు మారాలంటే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు పేర్కొన్నారు. అందుకే ఎఐఆర్ డబ్ల్యూఎఫ్ చలో పార్లమెంటుకు పిలుపునిచ్చిందని తెలిపారు. పగలనకా రాత్రనకా, ఎండ, వానల్లో 24 గంటలు రోడ్లపై వాహనాలు నడిపే డ్రైవర్లది, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి అన్నారు. వీరికి కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, సామాజిక సంక్షేమ చట్టం గానీ లేవని, సంఘ విద్రోహశక్తుల దాడులు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగాయని తెలిపారు. రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

### బల్దియా కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** పన్ను వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్ పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వేగవంతంగా వస్తువులు చేయడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని కేవలం 15 రోజులు మాత్రమే పన్నులు వసూలు చేయడానికి అవకాశం ఉందని కావున రెవెన్యూ అధికారులు సిబ్బంది నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మావోల సాకుతో...

# కార్పొరేట్ల దోపిడీకి సహకారం

- ఆదివాసుల జీవించే హక్కును కాపాడాలి
- ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్
- పి.సునిత అధ్యక్షతన శ్రామిక మహిళా దినోత్సవం

**జవహర్‌నగర్, మార్చ్ 15 (నిఘా న్యూస్):** ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతదేశంలో ఆదివాసులపై కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు జరుపుతున్న మారణ హెూమాన్ని వెంటనే ఆపి, జీవించే హక్కును కాపాడాలని ఐ.ఎఫ్.టి.యు.జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్ చేశారు. 115వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా మార్చి 1 నుండి 30వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో ఎత్తిపట్టండని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ-విముక్తి) ఇచ్చిన పిలుపులో బాగంగా కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మార్చి-8, అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. పీఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షేక్ షావలి ప్రసంగిస్తూ మార్చి-8 ప్రపంచ శ్రామిక మహిళా ఉద్యమ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని గుర్తుచేశారు. ఆకశంలో సగం, మానవ జాతి పోరులో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 1910కోపెన్ హెగెన్‌లో రెండవ అంతర్జాతీయ శ్రామిక మహిళా సదస్సు ఇచ్చిన పిలుపునందుకొని ప్రపంచ వ్యాప్తంగా తమ హక్కుల సంఘటిత సందేశ దినంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. ఇటీవల మధ్య భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గత కొంత కాలంగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను మావోయిస్టులనే ముద్రవేసి కేంద్ర మిలటరీ బలగాలు, పోలీసులచే ఎన్కౌంటర్ పేరుతో హత మార్చడాన్ని ఖండించారు. అడవిని, పర్యావరణాన్ని, మూగజీవాలను కాపాడుతున్న గిరిజనులను అడవి నుండి బలవంతంగా గెంటివేయడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసి కొట్టాయని అన్నారు. దీని వెనుక వారికి అండగా నిలిచిన మావోయిస్టులు ఉన్నారనే సాకును చూపి అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడడం అమానుషం అన్నారు. వారు జీవించే హక్కుతో పాటు అటవీ సంరక్షణ చట్టాల కొరకు పోరాడుతున్న ఆదివాసుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడు కొంటున్నారని గుర్తు చేశారు. అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ప్రశ్నించి, పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేసి, శాంతియుత, ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన తగిన చొరవ చూపాలని షేక్ షావలి డిమాండ్ చేశారు. దేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని పి.సునీత గుర్తు చేశారు.

సామ్రాజ్యవాద విష సంస్కృతిలో సరుకుగా చూపే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. ప్రేమ పేరుతో పెట్రోల్, యాసిడ్ దాడులు, దౌర్జన్యాలు, పరువు హత్యలు పెరిగాయని తెలియజేశారు. స్త్రీ వ్యక్తిగత గోపత్యలను దెబ్బతీసి, ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నారని పేర్కొన్నారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడాలని కోరారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మధ్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గ పోరాటాలలో బాగస్వామ్యం కావాలని సభాధ్యక్షురాలు పి.సునీత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయ వలసిందిగా కోరారు. ఈ పై కార్యక్రమంలో పద్మ, యమున, ఉమా తదితరులు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com